بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

(Telugu)వార పత్రిక

Weekly BADAR Qadian

www.akhbarbadrqadian.in

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

సంపుటి 6 సంచిక 18

వార్షిక చందా 575/-రూ॥

06 మే 2021 క్రీ, శ. 06 హిజ్రత్ 1400 హి, శ.

23 రమజాన్ 1442 హి, ఖ.

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! (ఆమీన్).

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

یٰۤاَیُّھَا الَّذِیۡنَ اٰمَنُوۡۤا اِذَا قُمۡتُمۡ اِلَی الصَّلٰوۃِ فَاغۡسِلُوۡا وُجُوۡھَکُمۡ وَاَیۡدِیَکُمۡ اِلَی الۡمَرَافِقِ وَامۡسَحُوۡا بِرُءُوۡسِکُمۡ وَاَرۡجُلَکُمۡ اِلَی الۡکَعۡبَیۡنِ (المائدہ:7)

అనువాదం: ఓ విశ్వాసులారా! మీరు ప్రార్థన (నమాజ్)ల కొరకు వచ్చునప్పుడు మీ ముఖములను మరియు మీ చేతులను మోచేతుల వరకు శుభ్రపర్చుకొనుము. తడి చేతులతో మీ తలను తూడ్చుకొనుము. మీ పాదములను గుల్పముల వరకు శుభ్ర పర్చుకొనుము.

(మా యిదాహ్:7)

**ఒకవేళ మానవుడు ప్రపంచములో అన్ని రకాల అవమానాల నుండి, ఇబ్బందుల నుండి కాపాడబడాలని భావించబడినచో అతని కొరకు ఒకే ఒక మార్గం గలదు. అది అతడు నిష్టాపరుడిగా మారడం.**

**ఉపదేశము: సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం.**

### విశ్వాసి మరియు అవిశ్వాసి విజయాలలో వ్యత్యాసం:

ఈ ప్రాథమిక సూత్రాన్ని ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి. ఒక విశ్వాసికి ఏదేని విషయంలో విజయం వరించినచో అతడు కృతజ్ఞతతో దేవుడు తనను అనుగ్రహించాడని దేవుని వైభవమును కొనియాడుతాడు. అలా అతడు అడుగులు ముందుకు వేస్తూ ఉంటాడు. ప్రతి కష్టములో కూడ నిలకడను ప్రదర్శిస్తూ దేవుని నుండి బహుమతిని పొందుతాడు. చూడడానికి ఒక హైందవుని, ఒక విశ్వాసుని విజయం ఒకే పోలికను కల్గి ఉండవచ్చును. కాని అవిశ్వాసుడి విజయం అతనిని మార్గభ్రష్టత్వం వైపు తీసుకెళ్ళుతుంది. కాని ఒక విశ్వాసుడి విజయం అతని కొరకు మిక్కిలి అనుగ్రహాలకు దారులు తెరుస్తుంది. అవిశ్వాసుడి విజయం అతనిని మార్గభ్రష్టత్వం వైపు ఎందుకు తీసుక వెళ్ళు తుందనగా, అతడు దేవుని ముందు మోకరిల్లడు. పైగా తన కృషిని, పట్టుదలను, వివేకమును దైవంగా భావించును. కాని ఒక విశ్వాసి దేవుని సన్నిధిలో మోకరిల్లుతూ దేవుని వద్ద తనకంటూ ఒక నూతన పరిచయాన్ని ఏర్పర్చుకుంటాడు. అలా ప్రతి విజయం తరువాత అతడు తన దేవుని సన్నిధిలో ఒక నూతన వ్యవహారంను పొందుతాడు. అలా ఆ విశ్వాసిలో ఒక మార్పు ఏర్పడుతుంది. ఇన్నల్లాహ మ అల్లజీన అత్తఖౌ (అన్నహల్ : 129) అల్లాహ్ నిష్టాపరులకు ఎల్లప్పుడు తోడుగా ఉంటాడు. పవిత్ర ఖుర్ఆన్‌లో నిష్టాపరత అనే పదం అనేక సార్లు ప్రస్తావించబడింది. దాని అర్థమును దాని ముందు ఉన్నటు వంటి పదాన్ని అనుసరించి అనువాదం చేయడం జరుగుతుంది. కాని ఇక్కడ ఆ పదానికి ముందు మఅ అనే పదం వచ్చింది. అనగా ఎవరైతే దేవునికి అధిక ప్రాధాన్యత నిచ్చెదరో అల్లాహ్ కూడ వారికే ప్రాధాన్యత నిచ్చును. ఆపై ప్రపంచములోని అన్ని రకాల అవమానాల నుండి కాపాడును. ఈ ఆంశంలో నా విశ్వాస మేమనగా, ఒకవేళ మానవుడు ప్రపంచములో అన్ని రకాల అవమానాల నుండి, ఇబ్బందుల నుండి కాపాడబడాలని భావించబడినచో అతని కొరకు ఒకే ఒక మార్గం గలదు. అది అతడు నిష్టాపరుడిగా మారడం. అలా మారినచో అతనికి ఎలాంటి సమస్య ఎదురవ్వదు. కావున విశ్వాసుడి విజయాలు అతనిని ఎల్లప్పుడు ముందుకే తీసుకెళ్ళుతాయి. అతడు ఒకేచోట నిలకడగా ఉండడు.

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 134)

నేను నేటికి సుమారు 150 భవిష్యవాణీలు పొంది స్పష్టముగా పూర్తి అయినట్లు స్వయముగా చూచినాను. అలాంటప్పుడు నేను నా గురించి సందేశహరుడు, ప్రవక్త అను నామమును ఎందుకు తిరస్కరించగలను. అల్లాహ్ స్వయముగా నాకీ నామములు సూచించినప్పుడు నేనెందుకు నిరాకరింతును, అతను తప్ప ఇతరులతో ఎందుకు భయపడుదును.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తర్వాత నూతన శాసనము అవతరించబడు సందేశహరుడు, వారి మాధ్యస్థము లేనిదే ప్రవక్తలో లీనమై ఆకాశమున ముహమ్మద్, అహ్మద్ అను నామములు పొందని వ్యక్తి సందేశహరునిగా ప్రళయ దినము వరకు రాలేడు. ఉచితముగానే ప్రవక్తత్వ బిరుదు ప్రసాదించబడదు. وَمَنِ ادَّعٰی فَقَدۡ کَفَرَ ఇటుల ప్రకటించు వ్యక్తి అవిశ్వాసి అగును. వాస్తవానికి అపరిచిత తెర యున్నంత వరకు ఎవరైనా సందేశహరుడు అనబడినచో ఆ వ్యక్తి ఖాతమ్ అను ముద్రను తొలిగించు వ్యక్తి అగునను రహస్యము ఖాతమున్నబియ్యీన్‌లో గలదు. కాని ఎవరైనా ఈ ఖాతమున్నబియ్యీన్‌లోనే పూర్తిగా లీనమైనచో అపరిచితము లేనందున అతని పేరే పొందినచో పరిశుద్ధ దర్పణము వలే అతనిలో ముహమ్మద్ ముఖము దర్శనమిచ్చినచో ముద్రను తొలగించకుండానే అతను సందేశహరుడనబడును. ఎందుకనగా అతను ఛాయ రూపంలో ముహమ్మదే. ఛాయరూపంలో ముహమ్మద్, అహ్మద్ అని నామకరణం చేయబడిన వ్యక్తి ప్రవక్తుత్వ ప్రకటన చేసినను సయ్యద్నా ముహమ్మద్ (సల్లం) ఖాతమున్నబియ్యీన్ గానే యుందురు. ఎందుకనగా ఈ రెండవ ముహమ్మద్ (సల్ల) ఆ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం రూపమే. వారి నామమే. కాని ముద్రను తొలిగించకుండా ఈసా అలైహిస్సలాం రాలేరు. ఎందుకనగా వారి ప్రవక్తుత్వము వేరే ప్రవక్తుత్వం. ఛాయ రూపంలో కూడ ఎటువంటి వ్యక్తి సందేశహరుడు, ప్రవక్తగా రాలేనిచో మరి ఇహ్‌దనస్సిరాతల్ ముస్తఖీమ సిరాతల్లజీన అన్‌అమ్‌త అలైహిం సూక్తికి అర్థమేమిటి?. ఈ భావములో నేను ప్రవక్తుత్వము, అవతరణను తిరస్కరించను, ఈ భావములోనే సహీ ముస్లింలో మసీహ్ మౌవూద్ సందేశ హరుడని నామకరణం చేయబడును. అల్లాహ్ తరుపున పరోక్ష వార్తలు పొందు వ్యక్తి సందేశహరుడనక మరే నామముతో పిలువబడునో చెప్పగలరు. ముహద్దిస్ అని నామకరణం చేయబడునంటే ఏ నిఘంటవులో తహ్‌దీస్ అను పదమునకు పరోక్ష వార్తలు పొందువాడని లేదు. కాని ప్రవక్తుత్వమనగా పరోక్ష వార్తలు పొందుట. నబి అను పదము అరబి, ఇబ్రానీలో ఒకే విధముగా గలదు. ఇబ్రానీలో నాబి అందురు. సందేశహరునికి శాసనము తప్పనిసరి కాదు. ఇది కేవలం అనుగ్రహమే. దీని ద్వారా పరోక్ష వార్తలందును. నేను నేటికి సుమారు 150 భవిష్యవాణీలు పొంది స్పష్టముగా పూర్తి అయినట్లు స్వయముగా చూచినాను. అలాంటప్పుడు నేను నా గురించి సందేశహరుడు, ప్రవక్త అను నామమును ఎందుకు తిరస్కరించగలను. అల్లాహ్ స్వయముగా నాకీ నామములు సూచించినప్పుడు నేనెందుకు నిరాకరింతును, అతను తప్ప ఇతరులతో ఎందుకు భయపడుదును.

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

### ఉపవాస వ్రతం:-

అరబీ భాషలో ఉపవాసమును లేదా రోజాను "సౌమ్" అని అంటారు. సౌమ్ అనగా అనవసరపు విషయాలను మాట్లాడకుండా, అన్నపానియాలు సేవించ కుండా ఉండటం అని అర్థం. ధర్మ శాస్త్రముప్రకారము. ఉషోదయం నుండి సూర్యా స్తమయం వరకు అన్నపానియాలను, దురలవాట్లను, చెడు సహవాసాలను వదిలి వేయడం అని భావం.

ఉపవాసము ఒక నియమబద్ధమైనదై పవిత్రతను వృద్ధి పర్చును. ఆత్మీయాభివృద్ధి కోరువారికి ఇది సులభసాధనము. ఉపవాసము ఉన్న వ్యక్తి దేవుని సర్వ కృపా వరముల విషయమై తెలసినవాడు కాగలడు. అట్టి కృపావరములను లాభదాయకమైన రీతిని ఉపయోగించు కొనుటకు ఈ ఉపవాసము ఎంతో ఉపకరించును.

### ఉపవాస ఆదేశం:-

హిజ్రి శకం ప్రారంభమైన 18 నెలలకు మదీనాలో ముస్లింలు రమజాన్ మాసము నందు ఉపవాసాలను విధిగా (ఫర్జ్‌గా) పాటించాలని ఆదేశం వచ్చింది. **" యా అయ్యుహల్లజీన ఆమనూ కుతిబ అలైకుముస్సియామ్ "** ( బఖ్రాహ్: 183)

అనువాదం: ఓ విశ్వాసులారా! ఉపవాసం మీకు విధిగా నిర్ణయించబడింది.

రమజాన్ మాసంలో ఉపవాసములను పాటించడం తప్పనిసరి. ఈ విషయమును పవిత్ర ఖుర్ఆన్ మరియు హదీసులలో స్పష్టముగా పేర్కొనబడింది. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం షాబాన్ మాసపు చివరిలో రమజాన్ ప్రాముఖ్యతను తెల్పుచూ ఒకసారి ఇలా ప్రసంగించిరి:

" ప్రజలారా! మీ కోసం ఎంతో శుభప్రదమైన , ఉన్నతమైన ఒక మాసము వస్తుంది. ఆ మాసములో వేయి నలల కన్న ఉత్తమమైన ఒక రేయి గలదు. దేవుడు ఆ మాసములో మీకు ఉపవాసములను పాటించుటను విధిగావించెను"

(బైహఖీ)

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

**సహ్రీ ప్రాముఖ్యత:-**

ఉపావాసం ఉండే సంకల్పముతో ఉషోదయానికి పూర్వం తీసుకునే అన్నపానియాలనే సహ్రీ అంటారు. సహ్రీ భుజించడం సున్నత్ (సాంప్రదాయం). మహా ప్రవక్త సల్లల్లాము అలైహి వసల్లం స్వయముగా సహ్రీని భుజించేవారు. తమ అనుచరులను కూడ సహ్రీ భుజించాలని తాకీదు చేసేవారు. వారు (స) ఇలా ప్రవచించారు.

" మనం సహ్రీని భుజిస్తాం. ఇతర గ్రంథగ్రస్థులు (యూదులు, క్రైస్తవులు) సహ్రీని భుజించరు. ఇదే మనకు వారికి మధ్య ఉన్న వ్యత్యాసం."

**మరొక ఉల్లేఖనంలో ఇలా గలదు:**

"సహ్రీని భుజించండి, సహ్రీ భుజించడంలో ఎంతో శుభం గలదు." (ముస్లిం)

" రాత్రి వేళ ప్రార్థనల కోసం పగటి నిద్ర ద్వారా శక్తి పొందండి. పగటి వేళ రోజా పాటించుటకు సహ్రీని భుజించండి. "

(ఇబ్నేమాజా)

**సహ్రీ భుజించు సమయం:-**

సహ్రీ ఆలస్యముగా తినడం సున్నత్. ఇక్కడ ఆలస్యముగా అనగా ఉషోదయానికి కొన్ని నిమిషాలు ముందుగా అని అర్థం. కొందరు అర్థ రాత్రికే, మరి కొందరు ఉషోదయానికి చాలా సమయం ముందే సహ్రీ తినడం ముగిస్తారు. ఇది మంచి పద్దతి కాదు. సహ్రీ వేళ మరి కొన్ని క్షణాలలో పూర్తి అవుతుందని భావించిన వేళ సహ్రీ తినడం పూర్తి చేయాలి. ఇలా ఆలస్యముగా భుజించడమే పుణ్యప్రదమైనది.

హజ్రత్ అనస్ (రజి) ఇలా ఉల్లేఖించిరి:- " హజ్రత్ జైద్ బిన్ సాబిత్ ఇలా తెల్పిరి. మేము దైవ ప్రవక్త సల్లల్లాము అలైహి వసల్లంతో సహ్రీ భుజించాము. ఆ తరువాత వెంటనే హుజూర్ (స) ఫజర్ నమాజ్ కోసం లేచి నిలబడిరి."

మరల హజ్రత్ అనస్ (రజి) ఇలా ఉల్లేఖించిరి:- " నేను జైద్ బిన్ సాబిత్‌ని ఉద్దేశించి సహ్రీకి, ఫజర్ అజాన్‌కు మధ్య ఎంత సమయం ఉండేది?. అని ప్రశ్నించాను. అందుకు జైద్ కేవలం ఐదు పవిత్ర ఖుర్ఆన్ సూక్తులను పఠించే సమయం ఉండి ఉంటుంది అని సమాధానం ఇచ్చిరి."

ఇక్కడ గమణించవలసిన విషయం ఏమిటనగా 5 పవిత్ర ఖుర్ఆన్ సూక్తులను పఠించుటకు అధికముగా 5 నుండి 7 నిమిషాలు పట్టవచ్చును. కావున దీనిని బట్టి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సహ్రీని ఎంత ఆలస్యముగా భుజించేవారో తెలుస్తుంది. కావున ఫజర్ అజాన్‌కు 5 నుండి 10 నిమిషాల ముందు వరకు సహ్రీని భుజించ వచ్చును.

**నియ్యత్:- (సంకల్పం)**

ఉపవాసము పాటించుటకు నియ్యత్ (సంకల్పం) చేసుకోవడం కూడ తప్పనిసరి. ఉపవాస సంకల్పం రాత్రివేళ యందు లేదా సహ్రీ భుజించిన తరువాత అయినా చేసుకొచ్చును.

నియ్యత్ (సంకల్ప దుఆ) పదాలు ఈ విధముగా గలవు. **"నవ అయితు అన్ అసూము ఘదన్ లిల్లాహి తఅలా మిన్ సౌమి రమజాన్."** లేదా " **నవఅయితు బి సౌమిన్ ఘదన్** " అని కూడ ఉచ్చరించవచ్చును.

కొన్ని సందర్భాలలో అనివార్య కారణాల వలన తెల్లవారు జామున పెందలాడ నిద్ర నుండి లేవలేకపోయినచో సహ్రీ భుజించలేదు కదా అని ఉపవాసంను మానుకోకూడదు. శక్తి ఉన్నచో నియ్యత్‌ను పఠించి ఆ రోజునాటి ఉపవాస దీక్షను పూర్తి చేయవచ్చును. లేదా ఆలస్యముగా తెల్లవారిన తరువాత లేచినందున ఒక గ్లాసు మంచి నీటిని లేదా పాలు త్రాగి నియ్యత్ పఠించి ఉపవాసమును పూర్తి చేయవచ్చును. అంతేగాని ఆరోజు ఉపవాసంను వదిలి వేయడం పాపమవుతుంది.

**ఇఫ్తార్:- (ఉపవాస విరమణ)**

కొందరు ఇఫ్తార్‌ను చాలా ఆలస్యముగా చేస్తుంటారు. ఇది మంచి పద్దతికాదు. నిర్ణయిత సమయంలో ఇఫ్తారు చేయడం మంచి పద్దతి. ఇఫ్తార్ ఖర్జూర పండ్లతో చేయడం సున్నత్. ఒకవేళ ఖర్జూర పండ్లు లభించనిచో నీళ్ళతో గాని, పాలతో గాని అతి సులువుగా లభించు పదార్థముతో గాని ఇఫ్తార్ చేయవచ్చును. అంతేగాని ఇతర పదార్థాలతో ఇఫ్తారు చేసినచో భక్తి పరాయణకు అనువైనది కాదని భావించకూడదు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఖర్జూర పండ్లతో, మంచినీటితో ఇఫ్తార్ చేయమని తమ అనుచరులకు తాకీదు చేయడం కూడ వాస్తవమే. ఇందుకు కారణం అరబ్ దేశంలో ప్రతి ఇంటా ఖర్జూర పండ్లు సులభముగా లభించే అవకాశమున్నది. ఆపై అరబ్బులకు ఇది ఎంతో ఇష్టమైన అహారం.

ఇఫార్ చేయించడం కూడ పుణ్యకార్యమే. ఒక్క ఖర్జూర పండుతో ఇఫ్తార్ చేయించినను అది ఎంతో పుణ్యప్రదం. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచించినారు:

" ఉపవాసికి ఇఫ్తార్ చేయించడం అని లేదా ముజాహిద్‌కు జిహాద్ సామాగ్రినివ్వడం గాని చేసిన వ్యక్తికి ఉపాసకుడికి, ముజాహిద్‌కు లభించేటంత పుణ్యఫలం లభిస్తుంది. "

**ఇఫ్తార్ దుఆ:**

ఇఫ్తార్ చేసే ముందు ఈ దుఆ పఠించాలి.

**" అల్లాహుమ్మ లకసుమ్తు వ అలా రిజ్ఖిక్ అఫ్తర్తు."** (అబూదావూద్)

అనువాదం: ఓ అల్లాహ్! నేను నీ ప్రసన్నత కోసవేఉపవాసమును పాటించాను. నీవు అనుగ్రహించిన ఆహారంతోనే ఉపవాసం విరమిస్తున్నాను.

**ఉపవాసాన్ని భంగపర్చే విషయాలు:-**

1, అనవసరముగా నోటిలో ఉమ్మిని పోగుచేసి మింగడం.

2,వజూ సందర్భములో పుక్కిలించేటప్పుడు గాని, ముక్కులోకి నీరు ఎక్కించేటప్పుడు గాని నిర్లక్ష్యముగా వ్యవహరించటం.

3, పదే పదే ఆందోళన చెందం, కంగారు పడడం, భయపడడం.

4, పళ్ళపొడితో లేదా బొగ్గుతో పళ్ళు తోముకోవడం.

**ఉపవాసాన్ని భంగపర్చని విషయాలు:-**

1, ఉపవాస స్థితిలో మరచిపోయి ఏదైనా తినడం, త్రాగడం చేసినకూడ ఎలాంటి భంగం వాటిల్లదు.

2, పగటి పూట నిద్రించినప్పుడు స్నాము చేయవలసిన పరిస్థితి ఏర్పడడం (స్వప్న స్ఖలనం కావడం).

3, కళ్ళకు సుర్మా లేదా కాటుక పెట్టుకోవడం, తలకు నూనే రాసుకోవడం, సుగంద పరమళాల వాసన చూడడం, శరీరాన్ని మాలిష్ చేయడం మొ॥నవి.

4, ఉమ్మినీటిని, కఫాన్ని (తెమడం) మింగడం.

5, ఈగ గాని , దోమగాని, దుమ్ము కణాలు గాని నోటిలోకి వస్తే అప్రయత్నముగా మింగి వేయడం, అలాగే చుట్టా, బీడి సిగరేట్‌పొగ లేదా మరేదైనా పొగ గొంతులో దిగిపోవడం.

6, చెవిలో నూనేగాని, నీరుగాని దానంతటది పోవడం.

7, అప్రయత్నంగా వాంతి కావడం.

8, పళ్ళుతోము పుల్ల వాడటం వలన.

9, తీవ్రమైన ఎండ తాకిడికి తట్టుకోలేక నోటితో పుక్కిలించడం, ముఖం కడుక్కోవడం, స్నానం చేయడం, తడి గుడ్డను కప్పుకోవడం.

10, ఎవరినైన ముద్దు పెట్టుకోవడం వలన గాని ఉపవాసానికి ఎలాంటి భంగము వాటిల్లదు.

**ఎలాంటి పరిస్థితులలో ఉపవాసాన్ని భంగం చేయవచ్చును:-**

కొన్ని సందర్భాలలో ఊహించని పరిణామాలు ఏర్పడుతుంటాయి. మానవుడు ఆరోగ్యవంతునిగానే ఉన్నాను కదా అని ఉపవాస దీక్షను ప్రారంభించడం జరుగుతుంది. కాని ఊహించని పరిణామాల వలన, వారి ఆరోగ్యరీత్య ఎదురయ్యే సమస్యల కారణముగా తప్పని పరిస్థితులలో ఉపవాసంను భంగం చేయవలసి ఉంటుంది. అందుకు సంబంధించిన కొన్ని విషయాలు మీ ముందు ప్రస్తావించడం జరుగుతుంది.

1, అకస్మాత్తుగా మూర్ఛవ్యాది గాని లేదా దురదృష్టవశాత్తు ఏదేని ప్రమాదం వాటిల్లినచో ఉపవాసాన్ని భంగం చేయవచ్చును.

2, ఉపవాస దాటికి తట్టుకోలేక విపరీతంగా నీరసించిపోయినచో అన్నపానియాలు సేవించకపోతే ప్రాణమే పోతుందన్నంతగా తీవ్రమైన ఆకలి దప్పికలు ఏర్పడినప్పుడు భంగం చేయవచ్చును.

3, ఎవరికైనా పాముగాని, మరేదైనా విషపురుగు కాటు వేసినచో తక్షణవే మందువాడవలసిన పరిస్థితి ఏర్పడినచో ఉపవాసాన్ని భంగం చేయవచ్చును.

4, ఉపవాస సమయంలో నెలసరి వచ్చినప్పుడు.

తరువాత రోజులలో భంగపర్చిన ఉపవాస దినములను పూర్తిచేసి ఉపవాస వ్రతమును పూర్తి చేయాలి.

# జుమా ప్రసంగము

హ.జ్రత్ ఉస్మాన్ రజి ప్రస్తావన కొనసాగుచుండెను. కావున ఆం హ.జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవితంలో మరియు ఆం హ.జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పరమపదించిన తరువాత అనుచరులలో హ.జ్రత్ ఉస్మాన్ రజి స్థాయి ఎలా ఉండేది? అనే అంశంకు చెందిన కొన్ని కథనాలు మన ముందు ఉన్నాయి.

ఒక వ్యక్తి ఓ రసూలుల్లాహ్! (స) గతంలో ఎన్నడు కూడ మీరు ఇలా జనాజ నమాజ్‌ను చదువించకపోవడాన్ని మేము చూడలేదు కదా! అని విన్నవించుకోగా, అందుకు హుజూర్ (స) ఆ వ్యక్తికి “ఇతడు ఉస్మాన్ రజి పట్ల ద్వేషాన్ని కల్గియుండే వాడు. అందుకే అల్లాహ్ తాలా కూడ అతని పట్ల ద్వేషాన్ని కల్గియున్నాడు ”అని సమాధానం ఇచ్చారు.

దేవుని ప్రమాణం! నేను ఎన్నడు వారి పట్ల అవిధేయతను చూపలేదు. వారి (స)ని మోసం చేయలేదు. చివరికి హుజూర్ (స)కు అల్లాహ్ తాలా మరణాన్ని ప్రసాదించాడు. ఆ తరువాత హ.జ్రత్ అబూబకర్ రజి పట్ల కూడ నేను అలాగే విధేయతను ప్రదర్శించాను. ఆ తరువాత హ.జ్రత్ ఉమర్ రజి పట్ల కూడ నేను అలాగే విధేయతను ప్రదర్శించాను. వారికి కూడ నేను విధేయుడిగానే కొనసాగాను.

వారు హ.జ్రత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ రజి కాలంలో వారి వెనకాల ఒక పండుగా నమాజ్ చదివారు. అది శుక్రవారం రోజున. వారు రజి ముందుగా నమాజ్ చదువించారు. ఆ తరువాత ప్రజలను ఉద్దేశించి ఇలా ప్రసంగించారు. ఓ ప్రజలారా! ఈ రోజు మీ కొరకు రెండు పండుగలు ఏకమైన రోజు. కావున మదీనాకు చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి వారిలో ఎవరైన జుమా నమాజ్ కోసం ఎదురు చూడదలుచుకున్నచో ఎదురు చూడవచ్చును. ఎవరైన తిరిగి వెళ్ళ దలచినచో వారు తిరిగి వెళ్ళిపోవుటకు నేను అనుమతి నిస్తున్నాను. అని తెలిపారు.

“ఆం హ.జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత ఇస్లాం వ్యాపించినచో అది కేవలం ఈ ముగ్గురు అనుచరుల కాలంలోనే వ్యాపించినది.

నేడు అల్ ఇస్లాం వారు ఖుర్ఆన్ సర్చ్ చేయుటకు ఒక నూతన వెబ్‌సైట్‌కు చెందిన మొదటి భాగాన్ని తయారు చేశారు. హోలి ఖుర్ఆన్. ఐం . ఈ వెబ్‌సైట్‌ను అల్ ఇస్లాం వెబ్‌సైట్‌తో కాకుండా వేరుగా కూడ వీక్షించవచ్చును. ఏ అధ్యాయమునైన, సూక్తినైన, పదాన్నిగాని, లేదా అంశంను గాని, అరబి, ఆంగ్లం, ఉర్ధు లో ఒక నూతన సర్చ్ ఇంజన్ ద్వారా అన్వేషించవచ్చును. పరిశోధనల ఫలితాలను అహ్మది మరియు అహ్మదీయేతర అనువాదంలతో పోల్చి చూడవచ్చును.

ఇప్పుడు నేను కొందరు మృతుల వివరాలను తెల్పుచూ, వారి జనాజ నమాజ్‌ను చదువించెదను. అనేక మంది ధరఖాస్తులు చేసుకున్నారు. కావున ప్రతి ఒక్కరి వివరాలు ఇక్కడ తెలుపడం, వారందరి జనాజ చదవడం చాలా కష్టం. అయినా కూడ కొందరి వివరములను తెలియజేస్తాను. మిగిలిన వారి పేర్లను చదవకున్నను నేను వారిని జనాజ నమాజ్‌లో కలుపుతాను. అల్లాహ్ తాలా వారందరిని కరుణించుగాకా, వారిపై దయ చూపుగాకా!.

వారిలో మొదటి మృతులు ముహమ్మద్ సాధిఖ్ గారు, దర్గారామ్ పూరాకు చెందినవారు. వీరు బంగ్లాదేశ్, ఢాకాకు చెందినవారు. నవంబర్ 14, 2020న 75 సం॥లో వయస్సులో మృతి చెందారు.రెండవ ప్రస్తావన ముఖ్తారాం బీ బీ గారు, వీరు రషీద్ అహ్మద్ అట్వాల్ గారి శ్రీమతి. వీరు దారుల్ యమన్ రబ్వాకు చెందినవారు. వీరు నయీం బాజ్వా ప్రిన్సిఫల్ జామితుల్ ముబష్షిరీన్ బుకీనా ఫాసు గారి అత్తగారు. జనవరి 16న వీరు మృతి చెందారు. మరొక మృతుడు మంజూర్ అహ్మద్ షాద్ గారు. వీరు జనవరి 17న 82 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. మరో జనాజ అబ్దుర్రహ్మాన్ సలీమ్ యు.ఎస్.ఏ. గారి సతీమణి హమీదా అఖ్తర్ జనవరి 19వ తేదీన 92 సం॥ల వయసులో మృతి చెందారు. మరో జనాజ గౌ॥ నాసిర్ పీటర్ లోట్సేన్ గారిది. వీరు జర్మన్ అహ్మదీయులు. వీరు జనవరి 20వ తేదీన మృతి చెందారు. ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హ.జ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 09 ఏప్రిల్ 2021, (02 షహాదత్ 1400 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ
أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ۔ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ۔
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ۔
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ۔

హ.జ్రత్ ఉస్మాన్ రజి ప్రస్తావన కొనసాగుచుండెను. కావున ఆం హ.జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవితంలో మరియు ఆం హ.జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పరమపదించిన తరువాత అనుచరులలో హ.జ్రత్ ఉస్మాన్ రజి స్థాయి ఎలా ఉండేది? అనే అంశంకు చెందిన కొన్ని కథనాలు మన ముందు ఉన్నాయి. నాఫిఅ హ.జ్రత్ ఇబ్నే ఉమర్ రజియల్లాహ్ అన్‌హుతో ఇలా ఉల్లేఖించారు: వారు ఇలా తెలిపారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో మాలో ప్రతి ఒక్కరు తమ కంటే ఇతరులను ఉత్తములుగా భావించేవారు. ఈ క్రమంలోనే మేము హ.జ్రత్ అబూబకర్ రజిను మాఅందరి కంటే ఉత్తములుగా, వారి తరువాత హ.జ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజిను, వారి తరువాత హ.జ్రత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ రజిను భావించేవారము. ఇది బుఖారికి చెందిన కథనము.

(సహి బుఖారి, కితాబుల్ ఫజాయిల్, అస్‌హాబున్నబి సల్లల్లాహు అలైహి వసల్లం బాబ్ ఫజల్ అబూబకర్ బఅద న్నబి సల్లల్లాహు అలైహి వసల్లం హదీస్ సంఖ్య 3655)

బుఖారికి చెందన మరొక కథనములో ఈ విధముగా గలదు. నాఫిఅ హ.జ్రత్ ఇబ్నే ఉమర్ రజియల్లాహ్ అన్‌హ్‌తో ఇలా ఉల్లేఖించారు: వారు ఇలా తెల్పినారు. మేము దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కాలంను చూశాము. అందులో మేము ఎవరిని కూడ హ.జ్రత్ అబూబకర్ రజి కు సమానులుగా భావించేవారము కాదు. వారి తరువాత హ.జ్రత్ ఉమర్ రజికు సమానులు ఎవరు లేరని భావించే వారము. వారి తరువాత హ.జ్రత్ ఉస్మాన్ రజికు సమానులు ఎవరు లేరని భావించేవారము. వారి తరువాత దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులకు ప్రాధాన్యత నిచ్చేవారము. వారిలో ఎవరిని కూడ మరొకరి కంటే తక్కువగా భావించేవారము కాదు.

(సహి బుఖారి కతాబుల్ ఫజాయిల్ అస్‌హాబున్నబి సల్లల్లాహు అలైహి వసల్లం బాబ్ మనాకిబ్ ఉస్మాన్.... హదీస్ 3697).

ఆం హ.జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత అందరి కంటే ఉత్తములుగా హ.జ్రత్ ఉస్మాన్ రజి భావించబడు మరి కొన్ని కథనాలు కూడ మన ముందు ఉన్నాయి. ముహమ్మద్ బిన్ హన్ఫియా ఇలా ఉల్లేఖించారు: నేను నా తండ్రి హ.జ్రత్ అలీని ఆం హ.జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత ప్రజలలో అందరి కంటే ఉత్తములు ఎవరు? అని అడుగగా, వారు అబూబకర్ రజి అని సమాధానం ఇచ్చారు. ఆ తరువాత ఎవరు? అని మరల ప్రశ్నించగా, ఉమర్ రజిఅని సమాధానం ఇచ్చారు. ఆ తరువాత ఎవరు? అని నేను భయపడుతూ ప్రశ్నించగా, వారు హ.జ్రత్ ఉస్మాన్ రజి అని సమాధానం ఇచ్చారు. ఆ తరువాత నేను ఓనా తండ్రి! వారి తరువాత మీరా? అని మరల ప్రశ్నించగా, అందుకు వారు నేను ముసల్మానుల వలే ఒక సాధారణ వ్యక్తిని అని సమాధానం ఇచ్చారు. (సునన్ అబీ దావూద్, కితాబు సనత్ బాబ్ ఫిత్తఫ్సీలు, హదీస్ సంఖ్య 4629).

ఆం హ.జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు హ.జ్రత్ ఉస్మాన్ రజియల్లాహ్ తాలా అన్‌హుతో ఉన్నటు వంటి అనుబంధము మరియు హుజూర్ (స) దృష్టిలో ఉస్మాన్ రజికు ఉన్నటు వంటి స్థానమును గూర్చి ఈ ఘటన ద్వారా మనకు తెలుస్తుంది. ఈ క్రమంలోనే హ.జ్రత్ ఉస్మాన్ రజి పట్ల ద్వేషాన్ని కల్గియున్నటు వంటి ఒక వ్యక్తి జనాజ నమాజ్‌ను ఆం హ.జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చదువించలేదు. వివరాలలోకి వెళ్ళినచో. హ.జ్రత్ జాబిర్ రజి ఇలా ఉల్లేఖించారు.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి ఒక వ్యక్తి జనాజను తీసుకరావడం జరిగింది. హుజూర్ (స) వారి జనాజ నమాజ్‌ను చదువిస్తారని భావించారు. కాని హుజూర్ (స) జనాజ నమాజ్‌ను చదువించ లేదు. అందుకు ఒక వ్యక్తి ఓ రసూలుల్లాహ్! (స) గతంలో ఎన్నడు కూడ మీరు ఇలా జనాజ నమాజ్‌ను చదువించకపోవడాన్ని మేము చూడలేదు కదా! అని విన్నవించుకోగా, అందుకు హుజూర్ (స) ఆ వ్యక్తికి "ఇతడు ఉస్మాన్ రజి పట్ల ద్వేషాన్ని కల్గియుండే వాడు. అందుకే అల్లాహ్ తాలా కూడ అతని పట్ల ద్వేషాన్ని కల్గియున్నాడు "అని సమాధానం ఇచ్చారు. (సునన్ తిర్మిజి అబువాబుల్ మనాకిబ్ బాబ్ ఫి మనాకిబ్ ఉస్మాన్..... హదీస్ సంఖ్య 3709).

మరల హజ్రత్ ఉస్మాన్ రజిను గూర్చి, వారి న్యాయబద్ధతను గూర్చి మరికొన్ని ఇలా కథనాలు గలవు. తమ సోదరుడి తప్పు నిరూపించబడగానే వారిని కూడ శిక్షించమని ఏ విధముగా ఆదేశించారో వీటి ద్వారా మనకు తెలుస్తుంది. ఉబైదుల్లాహ్ బిన్ అద్ది ఇలా ఉల్లేఖించారు. హజ్రత్ మిస్వర్ బిన్ మఖ్రమా మరియు అబ్దుర్రహ్మాన్ రజి బిన్ అస్వద్ బిన్ అబ్దుల్ యఘూస్ ఇరువురు నాతో ఇలా అన్నారు. హజ్రత్ ఉస్మాన్ రజితో వారి సోదరుడైన వలీద్‌ను గూర్చి మాట్లాడకుండా ఏ విషయం నిన్ను అడ్డుకుంటుంది?, వాస్తవానికి కొన్ని తప్పుడు విషయాల వలన ప్రజలు వారిని గూర్చి చాలా ఎక్కువ చెడుగా మాట్లాడుకుంటున్నారు అని ప్రశ్నించారు. అందుకు నేను హజ్రత్ ఉస్మాన్ రజి వద్దకు వెళ్ళాను. వారు నమాజ్ కొరకు బయటికి వస్తున్నారు. మీతో నాకు ఒక పని ఉన్నది అని నేను వారితో అన్నాను. దాని వలన మీకు ప్రయోజనం చేకూరును అని కూడ తెలిపాను. అందుకు హజ్రత్ ఉస్మాన్ రజి నీవు మంచివాడివి......... నీతో ముఅమ్మర్అని ఉండవచ్చును. బహుశా అతడే నీతో అని ఉండవచ్చును, అతని మాట వినే నీవు ఇక్కడి వచ్చినట్లు ఉన్నావు. ఆపై మరల ఇలా అన్నారు. నేను నీ నుండి అల్లాహ్ అభయమును కోరుచున్నాను. ఈ మాటలు వినగానే అతడు అక్కడి నుండి వెళ్ళిపోయాడు. అనగా హజ్రత్ ఉస్మాన్ రజి వద్దకు వెళ్ళిన వ్యక్తి. అక్కడి నుండి తమ ప్రజల వద్దకు తిరిగి వెళ్ళిపోయాడు. అంతలోనే వారి వద్దకు హజ్రత్ ఉస్మాన్ రజి రాయబారి వచ్చాడు. అతని వద్దకు నేను వెళ్ళాను. అందుకు అతడు "నేను నీ శ్రేయస్సు కోరుచున్నాను అని అన్నావు కదా!, మరి ఆ శ్రేయస్సు ఏమిటి?" అని అడిగాడు. అందుకు నేను ఇలా అన్నాను. పవిత్రుడైన అల్లాహ్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను సత్యంతో అవతరింపజేశాడు. వారి (స)పై ధర్మగ్రంథమును అవతరింపజేశాడు. హజ్రత్ ఉస్మాన్ రజి కూడ అల్లాహ్ మరియు అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆహ్వానమును స్వీకరించిన వారిలో ఉన్నారు. వారు రజి రెండు ప్రస్థానాలు చేశారు. ఆపై రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు సహకరించారు. అంతేగాకా హుజూర్ (స) జీవిత కాలంను పొందారు. మరల నేను ఇలా అన్నాను. వారి సోదరుడు అనగా హజ్రత్ ఉస్మాన్ రజి సోదరుడైన వలీద్‌ను గూర్చి ప్రజలు రకరకాలుగా మాట్లాడు కుంటున్నారు. అందుకు హజ్రత్ ఉస్మాన్ ఇలా అన్నారు. మీరు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంను చూడలేదా! అని నన్ను అడిగారు. అందుకు నేను చూడలేదు అని సమాధానం ఇచ్చాను. కాని మీ ద్వారా నాకు ఆ కాలపు విషయాలు తెలిసాయి. ఆ కాలాన్ని చూడలేదు కాని ఆ కాలపు విషయాలు అనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలపు విషయాలు నా వరకు చేరినాయి. నా వరకే కాదు పరదాలో ఉన్నటు వంటి కన్య వరకు కూడ ఆ విషయాలు చేరినాయి అని తెలిపాను. హజ్రత్ ఉస్మాన్ రజి ఇలా తెల్పినారు. దేవున్ని ప్రశంసించిన తరువాత అల్లాహ్ నిశ్చయముగా ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను సత్యంతో అవతరింపజేశాడు. అల్లాహ్ మరియు అతని సందేశహరుడి ఆహ్వానించిన ఆహ్వానాన్ని స్వీకరించిన వారిలో నేను ఒకరిని. హుజూర్ (స)పై అవతరించిన బోధనలన్నింటిని నేను విశ్వసిస్తున్నాను. నీవు తెల్పినట్లుగా నేను రెండు ప్రస్థానములను చేశాను. నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తోడుగా ఉన్నాను, వారి (స) బైఅత్ కూడ చేశాను. దేవుని ప్రమాణం! నేను ఎన్నడు వారి పట్ల అవిధేయతను చూపలేదు. వారి (స)ని మోసం చేయలేదు. చివరికి హుజూర్ (స)కు అల్లాహ్ తాలా మరణాన్ని ప్రసాదించాడు. ఆ తరువాత హజ్రత్ అబూబకర్ రజి పట్ల కూడ నేను అలాగే విధేయతను ప్రదర్శించాను. ఆ తరువాత హజ్రత్ ఉమర్ రజి పట్ల కూడ నేను అలాగే విధేయతను ప్రదర్శించాను. వారికి కూడ నేను విధేయుడిగానే కొనసాగాను. ఆ తరువాత నన్ను ఖలీఫాగా ఎన్నుకున్నారు. కావున గత ఖలీఫాలకు ఉన్నటు వంటి హక్కులు నాకు ఉండవా?. అందుకు నేను ఎందుకు ఉండవు? అని సమాధానం ఇచ్చాను. అలాంటప్పుడు మరి మీ నుండి నాకు ఈ విషయాలు ఎందుకు చేరుకుంటున్నాయి?. వలీద్‌ను గూర్చి మీరు ఎందుకు ఇలా మాట్లాడుచున్నారు?. ఇన్షా అల్లాహ్ అతనిని తప్పకుండా శిక్షించెదము. అనగా అతడు చేసిన తప్పుకు అనుగుణ ముగానే అతడిని శిక్షించెదము. అతడు తప్పు చేసినచో తప్పకుండా శిక్షించబడును. ఆ తరువాత వారు హజ్రత్ అలీ రజని పిలిపించారు. ఆపై కొరడాలతో వలీద్‌ను కొట్టమని ఆదేశించగా హజ్రత్ అలీ రజి వారికి 80 కొరడాలు కొట్టారు. (సహి బుఖారి కితాబ్ అస్‌హాబున్నబి సల్లల్లాహు అలైహి వసల్లం బాబ్ మనాకిబ్ ఉస్మాన్..... హదీస్ 3696)

హజ్రత్ సయ్యద్ జైనులాబిద్దీన్ వలి ఉల్లాహ్ షా గారు ఈ కథనాన్ని వివరిస్తూ ఇలా పేర్కొన్నారు. ఇది బుఖారికి చెందిన కథనము. వలీద్ బిన్ ఉక్బాకు శిక్ష విధించుటకు గల కారణమేమనగా వలీద్ మద్యం సేవించేవాడని ఆరోపణలు వచ్చాయి. పూర్వపరాలు పరీక్షించి చూడగా మూర్ఖత్వపు కాలంలో సేవించునట్టి మద్యమే గాని అది ఖర్జూరపు పానియం ఏ మాత్రం కాదని నిరూపించబడింది. అందుకు హజ్రత్ ఉస్మాన్ రజి తమ సమీపబంధువని శిక్షను తగ్గించకుండా రెట్టింపు శిక్షను విధించారు. అనగా 40 కొరడా దెబ్బలకు గాను 80 కొరడా దెబ్బలను కొట్టించారు. ఈ సంఖ్య హజ్రత్ ఉమర్ రజి కాలపు శిక్షల ద్వారా కూడ నిరూపిత మవుతుంది. (ఉర్దు అనువాదం సహి బుఖారి, సంపుటి 7, పుట 192, ప్రచురణ నజారత్ ఇషాఅత్ రబ్వా).

మరొక కథనములో ఈ విధముగా గలదు. అతా బిన్ యజీద్ వారికి ఈ విధముగా తెలిపారు. హజ్రత్ ఉస్మాన్ రజి స్వతంత్ర బానిస అయినా హమ్రాన్ ఇలా తెల్పినారు. వారు ఒకసారి హజ్రత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ రజిను చూశారు. ఆ సమయంలో వారు ఒక పాత్రను తెప్పించుకొని అందుతో తమ రెండు చేతులను మూడు సార్లు నీటితో కడుకున్నారు. ఆ తరువాత తన కుడి చేతితో పాత్రలోని నీటిని తీసుకొని పుక్కిలించి ఉమ్మివేశారు. ఆ తరువాత ముక్కును శుభ్రం చేసుకున్నారు. ఆ తరువాత ముఖాన్ని కడుకున్నారు. ఆ తరువాత తమ రెండు చేతులను మోచేతుల వరకు మూడు సార్లు కడుకున్నారు. ఆపై తలపై మసా చేసుకున్నారు. ఆ తరువాత తమ రెండు కాళ్ళను మోకాళ్ళ వరకు మూడు సార్లు కడుకున్నారు. ఆపై ఇలా అన్నారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. ఎవరైతే నేను చేసినట్లు వజూ చేసుకొని, ఆ తరువాత నేను సల్పినట్లుగా రెండు రకాతుల నవాఫిల్‌ను సల్పి, నమాజ్‌లో పరిపరి విధాల ఆలోచనలు రాకుండా చూసుకుందురో వారు గతంలో తెలిసి తెలియక చేసిన వారి తప్పులన్ని క్షమించబడుతాయి. (సహి బుఖారి, కితాబుల్ వజూ, బాబ్ వజూ, సలాస, సలాస హదీస్ 159).

జుమా రోజు ఇవ్వబడునటు వంటి రెండవ అజాన్ కూడ హజ్రత్ ఉస్మాన్ రజి కాలంలోనే హెచ్చించడం జరిగింది. అనగా మొదటి ఇవ్వబడు అజాన్ అని అర్థం. అజాన్‌లను గూర్చి ఒక కథనము ఈ విధముగా గలదు. జొహరి సాహెబ్ బిన్ యజీద్‌తో ఇలా ఉల్లేఖించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హజ్రత్ అబూబకర్, హజ్రత్ ఉమర్ రజియల్లాహు అన్‌హుమాల కాలంలో జుమా యొక్క మొదటి అజాన్ ఇమాం మెంబర్‌పై కూర్చునప్పుడు ఇచ్చేవారు. కాని హజ్రత్ ఉస్మాన్ రజి కాలంలో ప్రజలు అధికమైనప్పుడు వారు జహ్‌రాలో మూడవ అజాన్‌ను హెచ్చించారు. అబూ అబ్దుల్లాహ్ ఇలా తెలిపారు. జొహరా మదీనాలోని ఒక వీది పేరు. (సహి బుఖారి, కితాబుల్ జుమఅతు బాబుల్ అజాన్ యౌముల్ జుమఅతి, హదీస్ 912).

అహ్మదియ్య ఫిఖాహ్‌లో కూడ హదీస్‌లను ఆధారం చేసుకొని ఈ విషయాన్ని గూర్చి పేర్కొనడం జరిగింది. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హజ్రత్ అబూబకర్ మరియు హజ్ ఉమర్ రజియల్లాహ్ అన్‌హుమాల కాలంలో జుమా రోజున మస్జిద్‌లో ఉన్నటు వంటి మెంబర్‌పై కూర్చున్నప్పుడు (నిశ్చయముగా ఆ మెంబర్ మస్జిద్‌లోనే ఏర్పాటు చేయబడింది) మాత్రమే అజాన్ ఇవ్వబడేది. హజ్రత్ ఉస్మాన్ రజి కాలంలో రెండవ అజాన్ అనగా మొదటి అజాన్‌ను హెచ్చించడం జరిగింది. ఈ అజాన్ మస్జిద్ వద్ద ఉన్నటు వంటి ఒక పెద్ద బండరాయిపై నిలబడి ఇచ్చేవారు. ఆ ప్రాంతం పేరు జౌరా అని పిలువబడేది. (ఫిఖహ్ అహ్మదియ్య (ఇబాదత్) పుట 122)

సహి బుఖారికి చెందిన విశ్లేషణ నెఅమతుల్ బారిలో ఈ హదీస్‌ను గూర్చి ఈ విధముగా తెలుపడం జరిగింది. ఇబ్నే షహబ్‌జహ్రి గారు సాహిబ్‌తో ఇలా ఉల్లేఖించారు. ఆ బాబ్‌లో మూడవ అజాన్ అని పేర్కొనడం జరిగింది, దాని అర్థమేమనగా, నమాజ్ కోసం పిలుచు నట్టి అఖామత్. (నఅమతుల్ బారి ఫి షరహ్ సహి బుఖారి సంపుటి 2, పుట 837, హదీస్ సంఖ్య 912, రోమి పబ్లికేషన్స్ లాహోర్ 2013)

మొదటి రెండు అజాన్ ఇవ్వబడేవి. ఆ తరువాత మూడవ అజాన్‌ను

(అఖామత్‌ను) హెచ్చించడం జరిగింది. నేను ముందుగా చదివి వినిపించినటు వంటి కథనములో ప్రజలు అధికమైనందున వారు జౌరా ప్రాంతంలో మూడవ అజాన్‌ను హెచ్చించారు. ఇక్కడ మూడవ అజాన్ అనగా మస్జిద్ బయట ఇచ్చునట్టి మొదటి అజాన్, రెండవ అజాన్ అనగా జుమా ప్రసంగం ప్రారంభించుటకు ముందు ఇమామ్ మెంబర్‌పై కూర్చున్నప్పుడు ఇచ్చునట్టి అజాన్, మూడవ అజాన్ అనగా నమాజ్ ప్రారంభించుటకు ముందు ఇచ్చునట్టి అఖామత్. మొత్తానికి శుక్రవారం రోజు జుమా నమాజ్ కొరకు మూడు సార్లు పిలవడం జరుగుతుంది.

పండుగ రోజున జుమా నమాజ్ సల్పకపోవడంను గూర్చి కూడ మనకు కొన్ని కథనాలు లభిస్తాయి. ఇబ్నే అజ్‌హర్ స్వతంత్ర బానిస అబూ ఉబైద్ ఇలా ఉల్లేఖించారు. వారు హజ్రత్ ఉమర్ రజి ఇమామత్‌లో ఒక ఈదుల్ అజ్‌హా రోజున పండుగ నమాజ్‌ను సలిపారు. వారు రజి ప్రసంగం కంటే ముందు నమాజ్ చదువించారు. ఆ తరువాత వారు రజి ప్రజలను ఉద్దేశించి ఇలా ప్రసంగించారు. ఓ ప్రజలారా! నిశ్చయముగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ రెండు పండుగ రోజులలో ఉపవాసం ఉండకూడదని మీకు సూచించారు. వాటిలో మొదటిది ఉపవాసాలను వీడి పండుగ చేసుకొను రోజు ఒకటి. రెండవది మీరు మీ జంతువులను అర్పించి వాటి మాంసంను భుజించు రోజు. అబూ ఉబైద్ ఇలా తెల్పినారు. వారు హజ్రత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ రజి కాలంలో వారి వెనకాల ఒక పండుగా నమాజ్ చదివారు. అది శుక్రవారం రోజున. వారు రజి ముందుగా నమాజ్ చదువించారు. ఆ తరువాత ప్రజలను ఉద్దేశించి ఇలా ప్రసంగించారు. ఓ ప్రజలారా! ఈ రోజు మీ కొరకు రెండు పండుగలు ఏకమైన రోజు. కావున మదీనాకు చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి వారిలో ఎవరైన జుమా నమాజ్ కోసం ఎదురు చూడదలుచుకున్నచో ఎదురు చూడవచ్చును. ఎవరైన తిరిగి వెళ్ళ దలచినచో వారు తిరిగి వెళ్ళిపోవుటకు నేను అనుమతి నిస్తున్నాను. అని తెలిపారు. (సహి బుఖారి కితాబుల్ అజ్‌హా బాబ్ మా యకూల్ మినల్ హౌమిల్ అజ్‌హా వమా యతజవ్వద్ మిన్‌హా హదీస్ 5571-5572).

ఫిఖ్‌హా అహ్మదియ్యలో వ్రాసి ఉన్నటు వంటి ఒక అంశంపై నేటి వరకు నాకు ఒక స్పష్టమైన ఆధారము లభించలేదు. అందులో ఈ విధముగా వ్రాసి ఉన్నది. ఒకవేళ జుమా మరియు పండుగ రెండు ఒకరోజున వచ్చినచో పండుగ నమాజ్ సల్పిన తరువాత జుమా నమాజ్ గాని, జొహర్ నమాజ్ గాని సలుప వలసిన అవసరం లేదు. కేవలం అసర్ నమాజ్ సమయంలో అసర్ నమాజ్ చదువుకోవాలి.

ఈ క్రమంలో అతా బిన్ అబీ రిబాహ్ ఇలా తెల్పినారు. ఒకసారి జుమా నమాజ్ మరియు ఈదుల్ ఫితర్ రెండు ఒకే రోజున ఏకమయ్యాయి. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జుబైర్ రజి ఇలా తెల్పినారు. ఒకేరోజు రెండు పండుగలు ఏకమయ్యాయి. వాటిని ఏకం చేసి చదువుకోవచ్చును. కావున వారు రెండింటి కోసం రెండు రకాతులను మధ్యాహ్న సమయం కంటే ముందే సల్పినారు. ఆ తరువాత అసర్ వరకు ఎలాంటి నమాజ్ సలుపలేదు. అనగా ఆ రోజు కేవలం అసర్ నమాజ్ మాత్రమే సల్పినారు. (ఫిఖాహ్ అహ్మదియ్య (ఇబాదత్) పుట 177)

ఈ అంశంను గూర్చి ఇంకా శోదించవలసిన అవసరం ఉన్నది. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ కూడ ఈ అంశంను గూర్చి లోతుగా పరిశోదించమని తెలిపారు. (ఖుత్బాతే తాహిర్, సంపుటి 6, పుట 374, ఖుత్బా జుమా మే 29, 1987).

గతంలో పరిశోధించవలసిన అవసరం లేదని భావించాము. కాని తరువాత పరిశోధించాలని ఆదేశించారు. ఎందుకనగా ఈ కథనాన్ని బలపర్చుటకు ప్రత్యక్షముగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వరకు చేరునట్టి ఏ హదీస్ గాని లేదా స్వయముగా హుజూర్ (స) జొహర్ నమాజ్ వదిలి వేసినట్లు నిరూపించదు మరే కథనం లభించడం లేదు. కేవలం హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జుబైర్ రజి తెల్పిన ఈ ఒక్క కథనమే కనిపిస్తుంది. కావున ఈ విషయంలో కూడ ఇంకా పరిశోధనలు జరపాలి. ఫిఖ్‌హాను మరల పున: పరిశీలన చేయబడుతున్నది. కావున జొహర్ నమాజ్‌ను కూడ వదిలి వేయు ఈ అంశం ఎంత వరకు సరైనది అని చాలా శ్రద్ధతో పరిశీలించాలని నేను భావిస్తున్నాను. జుమా చదవక పోవడం సమంజసమే. కాని జొహర్ నమాజ్ కూడ చదవవలసిన అవసరం లేదు అని తెల్పు కథనం ఇది ఒక్కడే ఉన్నది. అది కూడ ప్రత్యక్షముగా గాని పరోక్షముగా గాని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంలేదా ఖులఫాయే రాషిదీన్‌లు ఆచరించినట్లు ఎలాంటి కథనము లభించడం లేదు. నేను పరిశోధన చేయించిన కూడ నేటి వరకు మన ముందుకు మరేలాంటి కథనము రాలేదు.

జుమా రోజు స్నానం చేయు అంశంను గూర్చి చూసినచో హజ్రత్ అబూహురైరహ్ రజి ఇలా తెల్పినారు. హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి జుమా రోజు ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తున్నారు. ఆ సమయంలో హజ్రత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ రజి మస్జిద్‌లోకి ప్రవేశించారు. హజ్రత్ ఉమర్ రజి వారిని చూపిస్తూ అజాన్ ఇచ్చిన తరువాత కూడ ఆలస్యముగా వస్తున్నారు, ప్రజలకు ఏమైంది? అని అడిగారు. అందుకు హజ్రత్ ఉస్మాన్ రజి ఓ అమీరుల్ మోమినీన్! నేను అజాన్ వినగానే వజూ చేసుకొని మస్జిద్‌కు వచ్చాను అని సమాధానం ఇచ్చారు, అందుకు హజ్రత్ ఉమర్ రజి కేవలం వజూయేనా? అని ఆశ్చర్చర్యమును వ్యక్తపరుస్తూ, మీలో ఎవరైన జుమా కోసం వచ్చినప్పుడు నీళ్ళ సౌకర్యం ఉన్నచో వారు తప్పకుండా స్నానం చేసిరావలెను అని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పినప్పుడు వినలేదా? అని ప్రశ్నించారు. (సహి ముస్లిం, కితాబుల్ జుమాఅత్ హదీస్ 1956).

ఒకవేళ నీళ్ళు అందుబాటులో ఉన్నచో, సౌకర్యాలు ఉన్నచో తప్పకుండా స్నానం చేయవలెను. అహదీస్‌ల పరంపరను చూసినచో ఇతర అనుచరుల కంటే హజ్రత్ ఉస్మాన్ రజి ఉల్లేఖించిన హదీస్‌లు చాలా తక్కువగా ఉన్నాయి. వీరు మొత్తం 146 కథనాలను పేర్కొనగా వాటిలో కేవలం మూడింటిని ఏకీభవించడం జరిగినది. అనగా సహి ముస్లిం మరియు బుఖారిలో పొందుపర్చడం జరిగింది. ఇవి గాకా మరో 8 కథనాలు సహి బుఖారిలో ఉండగా, 5 కథనాలు మాత్రం ముస్లింలో ఉన్నాయి. ఇలా మొత్తం వారు పేర్కొన్న 16 కథనాలు హదీస్‌ల రూపంలో మన ముందు గలవు. వారి కథనాలు తక్కువగా ఉండడానికి గల కారణం హజ్రత్ ఉస్మాన్ రజి కథనాలను, హదీస్‌లను వివరించుటలో చాలా ఎక్కువ జాగ్రతలు పాటించేవారు. అందుకే వారు ఇలా తెలిపారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పిన విషయాలను గుర్తుంచుకోవడంలో ఇతర అనుచరుల కంటే వారు తమ జ్ఞాపకశక్తిని బలహీనముగా భావించేవారు. ఇది కారణం. ఏదైన కథనమును నేను తెల్పినచో బహుశా ఇతర అనుచరుల జ్ఞాపకశక్తి ముందు తమ జ్ఞాపకశక్తి తక్కువ ఉన్నందున పొరపాటు జరుగుతుందని భయపడేవారు. అయినా కూడ మరల వారు ఇలా తెలిపారు. నేను తెలుపని విషయాలను కూడ నాకు అంటగట్టినచో వారి స్థావరం నరకమే అవుతుందని రసూలుల్లాహ్ సల్లల్లాహ్ అలైహి వసల్లం తెల్పుచుండగా నేను విన్నాను అని సాక్ష్యమిస్తున్నాను అని తెలిపారు. ఈ కారణం చేత కూడ హజ్రత్ ఉస్మాన్ రజి హదీస్‌ల విషయంలో చాలా జాగ్రతలు పాటించేవారు. అబ్దుర్రహ్మాన్ బిన్ హాతిబ్ ఇలా తెల్పినారు. హజ్రత్ ఉస్మాన్ రజి వలే ఒక విషయాన్ని పూర్తి కూలంకుశముగా తెల్పునట్లుగా మరే అనుచరులను నేను చూడలేదు. అయినా కూడ వారు హదీస్‌లు వినిపించడానికి భయపడేవారు. (సీరతుస్సహాబ రజి ఖులాఫాయే రాషిదీన్ రజి షాఅ మోయినొద్దీన్ అహ్మద్ నద్వీ సంపుటి 1, పుట 204).

హుమ్రాన్ బిన్ అబ్బాన్ ఇలా తెల్పినారు: ఒకసారి హజ్రత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ రజి వజూ కొరకు నీటిని తెప్పించారు. ముందుగా పుక్కిలించి ఉంచారు, ఆపై ముక్కును నీటితో శుభ్రం చేసుకున్నారు. మూడు సార్లు ముఖాన్ని కడుకున్నారు. చేతులను కూడ మూడు మూడు సార్లు కడుకున్నారు. తలపై రెండు చేతులతో మసా చేసుకున్నారు. ఆపై చిరునవ్వు చిందిస్తూ తమ అనుచర సోదరులతో ఇలా అన్నారు. నేను ఎందుకు నవ్వుచున్నాను అని మీరు నన్ను ప్రశ్నించరా? అని వారిని అడిగారు. అందుకు అనుచర మిత్రులు ఓ అమీరుల్ మోమినీన్! మీరు ఎందుకు నవ్వినారు? అని ప్రశ్నించారు. అందుకు వారు రజి నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ చోట నుండే నీళ్ళు తెప్పించుకొని ఏ విధముగా నేను వజూ చేసి చూపానో అదే విధముగా వజూ చేస్తుండగా చూశాను. ఆపై హుజూర్ (స) చిరునవ్వు చిందించి అనుచరులతో ఈ విధముగా అన్నారు. నేను ఏ కారణం చేత నవ్వుచున్నాను అని మీరు అడిగి తెలుసుకోరా? అని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులను ప్రశ్నించగా, అందుకు అనుచరులు ఓ దైవ ప్రవక్తా! మీరు ఎందుకు నవ్వుచున్నారు? అని ప్రశ్నించారు. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులతో ఇలా అన్నారు. మానవుడు వజూ కొరకు నీళ్ళను తెప్పించుకొని, తమ ముఖమును కడుక్కున్నచో అల్లాహ్ తాలా అతని ముఖము వలన జరిగిన పాపాములన్నింటిని క్షమించును. ఆ తరువాత వారు తమ చేతులను కడుక్కున్నప్పుడు కూడ ఇలాగే పాపములు క్షమించబడుతాయి. ఆ తరువాత తలపై మసా చేసినప్పుడు కూడ ఇలాగే జరుగుతుంది. తమ పాదాలను కడుక్కుప్పుడు కూడ పాదాల వలన జరిగిన పాపాలు క్షమించబడుతాయి. (మస్నద్ అహ్మద్ బిన్ హంబల్, సంపుటి 1, పుట 201, ముసన్నిద్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్, హదీస్ సంఖ్య 415, ఆలముల్ కుతుబ్ బెహ్‌రూత్ 1998).

ఈ కథనము ముందు వజూ గూర్చి చెప్పిన కథనము తరువాతనే ప్రస్తావించవలసినది. మొత్తానికి ఇప్పుడు ప్రస్తావించడం జరిగింది.

హ్రజత్ ఉస్మాన్ రజి వివాహములు, పిల్లలను గూర్చి తెల్పు కథనాలు ఈ విధముగా గలవు. వాటి ఆధారముగా చూసినచో హ్రజత్ ఉస్మాన్ రజి 8 వివాహ ములను చేసుకున్నారు. ఈ వివాహములన్ని ఇస్లాంను స్వీకరించిన తరువాతయే చేసుకున్నారు. వారి సతీమణులు మరియు పిల్లల పేర్లు ఈ విధముగా గలవు. హ్రజత్ రుఖియ రజి బిన్త్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం. వీరి ద్వారా అబ్దుల్లా బిన్ ఉస్మాన్ జన్మించారు. హ్రజత్ ఉమ్మే కుల్సూమ్ రజి బిన్త్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం. హ్రజత్ రుఖియా రజి మృతి చెందిన తరువాత హ్రజత్ ఉస్మాన్ రజితో హ్రజత్ ఉమ్మే కుల్సూమ్ రజి వివాహం జరిగింది. తరువాత హ్రజత్ ఫాఖిత బిన్త్ ఘజ్వాన్ రజిను వివాహం చేసుకున్నారు, వీరు హ్రజత్ ఉత్బా బిన్ ఘజ్వాన్ రజి సోదరి. వీరి ద్వారా కూడ అబ్దుల్లాహ్ అనే ఒక కుమారుడు జన్మించాడు. ఈ కుమారుడిని అబ్దుల్లాహ్ అస్ఘర్ అని పిలిచేవారు. ఆ తరువాత హ్రజత్ ఉమ్మే అమర్ బిన్త్ జుందుబ్ అజ్దియాను వివాహం చేసుకున్నారు, వీరి ద్వారా అమర్ , ఖాలిద్, అబ్బాన్, ఉమర్ మరియు మరియంలు జన్మించారు. ఆ తరువాత హ్రజత్ ఫాతిమా బిన్త్ వలీద్ మఖ్జూమియా రజిను వివాహం చేసుకోగా, వీరి ద్వారా వలీద్, సయీద్, మరియు ఉమ్మే సయీద్‌లు జన్మించారు. ఆ తరువాత హ్రజత్ ఉమ్ముల్ బనైన్ బిన్త్ ఉయైయినా బిన్ హిస్ ఫజారియా రజిను వివాహం చేసుకున్నారు. వీరి ద్వారా అబ్దుల్ మాలిక్ అనే కుమారుడు జన్మించాడు. ఆ తరువాత హ్రజత్ రమ్లా బిన్త్ షైబా బిన్ రబిఅ రజిను వివాహం చేసుకున్నారు. వీరి ద్వారా ఆయిషా, ఉమ్మే అబ్బాన్ మరియు ఉమ్మే అమర్‌లు జన్మించారు. ఆ తరువాత హ్రజత్ నాయిలా బిన్త్ ఫరాఫ్సా బిన్ అహ్వాసియాను వివాహం చేసుకున్నారు. వీరు ముందుగా క్రైస్తవులు, కాని వివాహా కార్యక్రమము, అప్పగింతల కంటే ముందే ఇస్లాంను స్వీకరించారు. చివరికి ఒక స్వచ్ఛమైన ముస్లిం మహిళగా నిరూపించబడ్డారు. వీరి ద్వారా మరియం అనే కుమార్తే జన్మించగా, మరికొన్ని కథనాల ప్రకారం అంబసా అనే కుమారుడు కూడ జన్మించినట్లు గలదు. హ్రజత్ ఉస్మాన్ రజి వీరమరణం పొందునాటికి నలుగురు సతీమణులు అనగా హ్రజత్ రమ్లా రజి, హ్రజత్ నాయిలా రజి, హ్రజత్ ఉమ్ముల్ బనైన్ రజి మరియు హ్రజత్ ఫాఖిత రజిలు మాత్రమే సజీవంగా ఉన్నట్లుగా కొన్ని కథనాల ఆధారముగా తెలుస్తుంది. మరి కొన్ని కథనాల ప్రకారం హ్రజత్ ఉస్మాన్ రజి గృహమును ముట్టడి చేయునాటికి వారు హ్రజత్ ఉమ్ముల్ బనైన్ రజికు విడాకులు ఇచ్చినట్లు తెలుస్తుంది. (తారీఖే తిబ్రీ, సంపుటి 5, పుట200, సుమ్మ ...... దారుల్ ఫికర్ బెహ్రూత్ 1998)( సీరత్ అమీరుల్ మోమినీన్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్. రచయిత సేలాబి పుట 17, భాగం 1, ......... దారుల్ మఅరుఫతు బెహ్రూత్ 2006).

హ్రజత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ రజి నూర్ అధ్యాయమును విశ్లేషిస్తూ ఈ విధముగా తెలిపారు. అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు. విశేషపరిజ్ఞానంను ఒక తేజస్సు అంటారు. దాని ద్వారా మంచి చెడులను గ్రహించ గల్గుతారు. ఈ తేజస్సు ఉదయం, సాయంత్రం అల్లాహ్‌ను స్మరించబడు గృహాలలో వెలుగొందుతుంది. ఆ గృహాలలో ఉండువారు వ్యాపారులను పోలి ఉంటారు. వారి గృహాలు చిన్నవిగా ఉన్నప్పటికి ఏదో ఒక రోజు అల్లాహ్ తాలా వారి గృహాలను విశాలముగా విస్తరింపజేయును. ఈ ఖుర్‌ఆన్ షరీఫ్‌ను కూర్పు చేసిన వారు హ్రజత్ అబూబకర్ సిద్దీఖ్ రజి గారు, దానిని హ్రజత్ ఉమర్ రజి, హ్రజత్ ఉస్మాన్ రజిలు ప్రచురింపజేశారు. ఆ తరువాత హ్రజత్ అలీ రజి ద్వారా ఆ గ్రంథపు ఆధ్యాత్మిక బోధనలు ప్రపంచాన్ని చేరుకున్నాయి. హ్రజత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ రజి ఇలా తెల్పినారు: నేను కూడ హ్రజత్ అలీ రజి నుండి పరోక్షముగా కొంత ఖుర్‌ఆన్ జ్ఞానాన్ని పొందాను. మరల హ్రజత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ రజి ఇలా తెలిపారు. అన్సార్‌లలో ఖిలాఫత్ కొనసాగదని, ముహాజిర్లలోనే కొనసాగుతుందనే విషయాన్ని అల్లాహ్ తాలా ఈ సూక్తులలో తెలియపర్చాడు. అదే విధముగా వారిని ముసల్మానులు, అవిశ్వాసులు ఎదురిస్తారు అని కూడ తెలిపాడు. ఈ క్రమంలో హ్రజత్ అబూబకర్ రజిను వ్యతిరేకించడం జరిగింది. కొందరికి ఖిలాఫత్ పట్ల నమ్మకమే లేకుండెను. అల్లాహ్ తాలా రెండు రకాల ఉదాహారణలను ఇచ్చాడు. కొందరు ఎండ మావులను మంచి నీటి చెలిమలుగా భావిస్తుంటారు, మరికొందరు ధర్మశాస్త్రమనే సముద్రంలో ఉంటూ కూడ దానిని వ్యతిరేకిస్తుంటారు. మరల వారు రజి ఇలా తెలిపారు. చివరికి వారి స్థితి ఎలా ఉండుననగా, పక్షులు, రాబంధులు వారి మాంసాన్ని తింటాయి. ఖులఫాయే రాషిదీన్‌లో హ్రజత్ అబూబకర్ రజికు చాలా ఇబ్బందులు ఎదురైనాయి. హ్రజత్ ఉసామా రజి ఆధ్వర్యంలో సైన్యాన్ని పంపించడం జరిగింది. మరోవైపు అరబ్‌లో అన్ని చోట్ల తిరుగుబాటు కార్యక్రమాలు ప్రారంభమైనాయి. మక్కాకు చెందిన ప్రజలు కూడ తిరుగుబాటుకు సిద్ధం కాసాగారు. అక్కడికి ఒక వివేకవంతుడు చేరుకొని వారితో మీరు విశ్వసించడంలో అందరి కంటే వెనుక ఉన్నారు, కాని తిరుగుబాటుకు మాత్రం అందరి కంటే ముందే ఉన్నారు కదా! అని హెచ్చరించగా, మక్కావారు తమ అభిప్రాయాన్ని మార్చుకున్నారు. మరల వారు రజి ఇలా తెల్పినారు. ఇజా ఫరీఖున్ మిన్‌హుం ముఉరిజూన (అన్నూర్:49) లో తెలుపబడిన వర్గము హ్రజత్ అబూబకర్ రజి, హ్రజత్ ఉమర్ రజి, హ్రజత్ ఉస్మాన్ రజి, హ్రజత్ అలీ రజిల కాలంలో ఎన్నడు కూడ ఎలాంటి దైవ సహాయ సహకారములను పొందలేక పోయింది. ఈ వర్గం ఎన్నడు కూడ సఫలీకృతం కాలేదు. కాని సమెఇనా వ అతాఅనా (అల్ బఖ్రాహ్: 286) లో పేర్కొనబడిన వర్గం మాత్రం ఎల్లప్పుడు దేవుని సహాయ సహకారములను పొందుతూ వచ్చినది. ఎల్లప్పుడు విజయాన్ని సాధిస్తూ వచ్చింది. వారిని గూర్చియే ఖుర్‌ఆన్ మజీద్ వఉలాయిక హుముల్ ముఫ్లిహూన్ (అల్ బఖ్రాహ్: 6) అని పేర్కొన్నది. (హఖాఇఖుల్ ఫుర్ఖాన్, సంపుటి 3, పుట 223).

హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇలా తెల్పినారు:

"నాకు తెలిసినంత వరకు ఏ వ్యక్తి కూడ అబూబకర్, ఉమర్, ఉస్మాన్, అలీ రజియల్లాహుమ అలైహి అజ్మయీన్‌ల నడవడికను అనుసరించనంత వరకు ముసల్మానులు, విశ్వాసులు అనబడరు. వారు ప్రపంచాన్ని ప్రేమించేవారు కాదు, వాస్తవానికి వారు దేవుని మార్గంలో తమ జీవితాలను అంకితం చేశారు."

(లెక్చర్ లుధియానా, రుహాని ఖజాయిన్ సంపుటి 20, పుట 294).

మరల వారు (అ)ఇలా తెల్పినారు. హ్రజత్ సిద్దీఖ్‌యే అక్బర్ రజియల్లాహు అన్‌హు మరియు హ్రజత్ ఫారుఖ్ ఉమర్ రజియల్లాహు అన్‌హు మరియు హ్రజత్ జున్నూరైన్ రజియల్లాహు అన్‌హు అనగా హ్రజత్ ఉస్మాన్ రజి మరియు హ్రజత్ అలీ ముర్తజా రజియల్లాహు తాలా అన్‌హులలందరు నిశ్చయముగా ధార్మిక న్యాసులే అనే అభిమతాన్ని తప్పక కల్గి ఉండాలి. అబూబకర్ రజియల్లాహు తాలా అన్‌హు ఏ విధముగానైతే ఇస్లాంకు రెండవ ఆదమ్‌గా పోలి యున్నారో అదే విధముగా హ్రజత్ ఉమర్ ఫారూఖ్, హ్రజత్ ఉస్మాన్ రజియల్లాహు అన్‌హుమాలు పోలి ఉన్నారు. ఒకవేళ ఈ ధర్మములో స్వచ్ఛమైన న్యాసులు లేనిచో పవిత్ర ఖుర్‌ఆన్‌లోని ఏ ఒక్క సూక్తిని కూడ ఇది అల్లాహ్ నుండి అవతరించినది అని తెల్పడానికే నేడు మనకు కష్టతరమయ్యేది. (మక్తూబాతే అహ్మద్, సంపుటి 2, పుట151, లేఖ సంఖ్య 2, లేఖ హ్రజత్ ఖాన్ సాహెబ్ ముహమ్మద్ అలీ ఖాన్ గారు, ప్రచురణ రబ్వా)

మరల హ్రజత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పినారు: దేవుని ప్రమాణం! అల్లాహ్ తాలా షేఖైయిన్ (అనగా అబూబకర్ రజి,ఉమర్ రజి)లను మరియు మూడవ వ్యక్తిగా ఉన్నటు వంటి జున్నూరైన్‌లు వీరిలో ప్రతి ఒక్కరిని ఇస్లాం ద్వారము మరియు ఖైరుల్ అనామ్ ( ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం) సైన్యంలో మొదటి బృందాన్నిగా ఏర్పాటు చేశాడు. కావున వారి వైభవాన్ని వ్యతిరేకించు వారిని, వారి ఖచ్చితమైన ఆధారాలను తిరస్కరించువారిని, వారితో మర్యాదగా వ్యవహరించకుండా వారిని అవమాన పర్చువారిని, వారిని దూషించువారిని, వారిని చెడుగా భావించువారి అంతిమ ఫలము చెడుగా ఉంటుందని, వారి విశ్వాసం వృధా అయిపోతుందనే భయం నాకు పట్టుకున్నది. వారిని బాధపెట్టిన, వారిని శపించిన, వారిపై ఆరోపణలు చేసినచో వారి హృదయాలు కఠినముగా మారి కరుణామయుడైన దేవుని కోపాగ్నిని చవి చూసెదరు. నా పూర్తి అనుభవ మేమనగా, ఈ విషయాన్ని నేను ఎంతో స్పష్టముగా తెలియజేశాను. అదేమనగా ఈ గౌరవనీయుల పట్ల ఈర్ష్య, దేష్వాలను పెంచుకోవడం, శుభములను వర్షించు అల్లాహ్ తాలాతో అనుబంధమును తెగతెంపులు చేసుకోవడమే అని అర్థం. వారి పట్ల ఎవరు కూడ శత్రుత్వమును పెంచుకున్నా కూడ వారిపై కరుణా దయామయ ద్వారాలన్నియు మూసుకొని పోవును. వారి విజ్ఞాన, వివేక ద్వారాలన్ని మూసుకొని పోవును. వారిని అల్లాహ్ తాలా ప్రాపంచిక భోగభాగ్యాల సాధనలోనే వదిలి వేయును. వారు తమ మనోభావాల గుంతలలోనే పడిపోవుదురు. వారిని (తన ఆస్థానం నుండి )దూరముగా ఉండు దురదృష్టవంతులను చేయును. (సిర్రుల్ ఖిలాఫత్, ఉర్దు అనువాదం ప్రచురణ నజారత్ ఇషాఅత్ రబ్వా, పుట 28-29).

మరల హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పినారు. "ఆc హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత ఇస్లాం వ్యాపించినచో అది కేవలం ఈ ముగ్గురు అనుచరుల కాలంలోనే వ్యాపించినది. (మల్ఫూజాత్ సంపుటి 6, పుట 414) అనగా హ్రజత్ అబూబకర్ రజి, ఉమర్ రజి, ఉస్మాన్ రజిల కాలంలోనే.

మరల హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం షియా ప్రజల ఆలోచనలను గూర్చి ప్రస్తావించుతూ ఇట్లు తెల్పినారు. మేము మీ దూషణలకు పిర్యాధు చేయుదుము. ఎందుకనగా మీరు అనుచరులందరిని దూషిస్తున్నారు. మీలో కొందరు ఆc హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం సతీమణులైన విశ్వాసులకు తల్లులను కూడ శపనార్థాలతో

గుర్తుచేస్తుంటారు. పైగా దేవుని గ్రంథములో హెచ్చుతగ్గులు జరిగాయని భావిస్తుంటారు. పైగా ఖుర్‌ఆన్‌ను ఉస్మాన్ రజి కూర్పుగా, దేవుని కూర్పు కాదని చెప్పుకుంటారు.... మీరు ఇస్లాంను ఒక బంజరు భూమిలా ఎడారిలా, వ్యవసాయ మునకు అనుకూలంగా లేనిదిలా భావించసాగారు. అనగా దేవుని ప్రీతి పాత్రులు పొందిన వారు లేరని భావిస్తుంటారు. " మరల ఇలా తెలిపారు: ఓ హద్దులు మీరినా ప్రజలారా! మీ చేతిలో ఇస్లాంకు ఏ మాత్రం గౌరవం మిగిలియున్నది?.

(హుజ్జతుల్లాహ్, రుహానీ ఖజాయిన్ సంపుటి 12, పుట 184-185).

మరల వారిట్లు తెలిపారు. నాకు నా దేవుని వైపు నుండి ఖిలాఫత్‌ను గూర్చి స్వచ్ఛమైన బోధనలు నేర్పించడం జరిగింది. పరిశోధకుల వలే నేను ఆ సత్యాన్ని చేరుకున్నాను. నా దేవుడు నాపై ఈ వాస్తవాన్ని బహిర్గతం చేశాడు. సిద్దీఖ్, ఫారూఖ్, ఉస్మాన్ రజియల్లాహు అన్‌హుం లు సత్కార్యులు, విశ్వాసులు. అల్లాహ్ ఎన్నుకోబడిన వారిలో ఒకరు. దేవుని ప్రత్యేక కరుణా స్వభావంను పొందిన వారు. అనేక మంది విజ్ఞానులు వారు ఉపకారులని సాక్ష్యాన్ని ఇచ్చారు. వారు తమ మహోన్నతమైన, అద్వితీయుడైన అల్లాహ్ ప్రీతి కొరకు తమ స్వస్థలములను వీడినారు, ప్రతి యుద్ధపు మంటలో దూకినారు, ఇందుకోసం వారు ఎండకాలపు మిట్ట మధ్యాహ్నపు ఎండను, తీవ్రమైన చలి కాలపు కష్టతరమైన చలిని కూడ లెక్కచేయలేదు. ఒక విధముగా చూసినచో నవ యువకుల వలే ధార్మిక మార్గములో లీనమై అన్యులు, అనుబంధీకుల వైపు మొగ్గు చూపకుండా సకల లోకాల సంరక్షకుడైన అల్లాహ్ కొరకు అందరిని వదిలి వేశారు. వారి ఆచరణలలో సువాసన, వారి నడవడికలో ఆదర్శం కనిపిస్తుంది. ఇవన్నియు వారి స్థాయికి చెందిన తోటలు, వారి సత్కార్యముల పూతోటల వైపు మార్గదర్శనం చేస్తాయి. వారి జీవితపు చివరి క్షణాలు కూడ అత్తర్ పూసుకున్న సువాసనపు గాలుల గోప్యతను తెల్పుతాయి. వారి తేజస్సు పూర్తి ప్రకాశంతో మనపై బహిర్గతమవుతుంది. కావున మీరు వారి స్థాయి యొక్క మెరుపులు, తళుకులను, వారి సువాసనల పరిమళాల ద్వారా వారిని అర్థం చేసుకొనుము. తొందరపడుతు చెడుగా ఆలోచించేవారిని అనుసరించకుము. కొన్ని కథనాలను చూసి గుడ్డిగా నమ్మకుము. ఎందుకనగా వాటిలో విషం, కల్పితాలు అధికముగా ఉన్నాయి. అవి విశ్వసనీయమైనవి కావు. వాటిలో ఉన్నటు వంటి అధిక కథనాలు తలక్రిందులు చేయునట్టి తుఫాన్ వలే, మరియు వర్షంలో మోసం చేయు మెరుపు వలే ఉన్నాయి. కావున అల్లాహ్‌కు భయపడుము. ఆయా కథనాలను అనుసరించువారిలో నీవు చేరకుము. (సిర్రుల్ ఖిలాఫత్, ఉర్దు అనువాదం, ప్రచురణ నజారత్ ఇషాఅత్ రబ్వా పుట 25-26).

ఇంతటితో హజ్రత్ ఉస్మాన్ రజియల్లాహ్ తాలా అన్‌హు ప్రస్తావన ముగుస్తున్నది. తరువాత హజ్రత్ ఉమర్ రజి ప్రస్తావన కొనసాగుతుంది. ఇన్షాఅల్లాహ్.

నేడు అల్ ఇస్లాం వారు ఖుర్‌ఆన్ సర్చ్ చేయుటకు ఒక నూతన వెబ్‌సైట్‌కు చెందిన మొదటి భాగాన్ని తయారు చేశారు. హోలి ఖుర్‌ఆన్. ఐం . ఈ వెబ్‌సైట్‌ను అల్ ఇస్లాం వెబ్‌సైట్‌తో కాకుండా వేరుగా కూడ వీక్షించవచ్చును. ఏ అధ్యాయమునైన, సూక్తినైన, పదాన్నిగాని, లేదా అంశంను గాని, అరబి, ఆంగ్లం, ఉర్దు లో ఒక నూతన సర్చ్ ఇంజన్ ద్వారా అన్వేషించవచ్చును. పరిశోధనల ఫలితాలను అహ్మది మరియు అహ్మదీయేతర అనువాదంలతో పోల్చి చూడవచ్చును. ప్రతి సూక్తితో పాటు దాని వివరణకు చెందిన వ్యాసంను, అందుకు సంబంధించిన సూక్తులను కూడ చూడవచ్చును. మరికొన్ని అంశాలపై కూడ ప్రయోగాలు చేస్తున్నారు. ఇన్షా అల్లాహ్ దీని రెండవ భాగం యు.కే జల్సా సాలాన 2021 వరకు తయారు చేయబడును. ఇవియే గాకుండా అల్ ఇస్లాం వెబ్‌సైట్‌పై ఖుర్‌ఆన్‌ను పఠించడం, వినడం, సర్చ్ చేయు వెబ్‌సైట్ రీడ్‌ఖుర్‌ఆన్ .ఆప్‌కు చెందిన నూతన వర్షన్ కూడ తయారు చేయబడింది. అందులో ఆంగ్ల విశ్లేషణతో పాటు తఫ్సీరే సఘీర్ నోట్స్ కూడ ఆంగ్లములో పద పద అనువాదం కూడ అంశాల పట్టిక, వంటి అనేక లాభపాటి మరియు ప్రతిదినము ఖుర్‌ఆన్ పఠనములో ప్రయోజనాలను కల్గించు ఎన్నో అంశాలను కూడ చేర్చడం జరిగింది. ఖుర్‌ఆన్ కరీం యొక్క అందమైన బోధనలను ప్రపంచ వ్యాప్తముగా వ్యాపింపజేయుటకు ఈ ప్రాజెక్ట్ మూలము కావలెనని దుఆలు చేయగలరు. జమాఅత్ సభ్యులు కూడ వీటి ద్వారా ప్రయోజనాన్ని పొందువారు కావలెను. దీనితో పాటు నేను పాకిస్తాన్‌లోని అహ్మదీయుల కొరకు దుఆలు చేయమని కోరుకుంటున్నాను. అల్లాహ్ తాలా వారి పరిస్థితులను కూడ చక్కదిద్ద సౌకర్యవంతముగా చేయునుగాకా!, అదే విధముగా అల్ జజాయిర్‌లో ఉన్నటు వంటి అహ్మదీయుల కొరకు కూడ దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా వారికి కూడ నిలకడను ప్రసాధించునుగాకా!. వారి పరిస్థితులను కూడ చక్కదిద్దును గాకా!.

ఇప్పుడు నేను కొందరు మృతుల వివరాలను తెల్పుచూ, వారి జనాజ నమాజ్‌ను చదువించెదను. అనేక మంది ధరఖాస్తులు చేసుకున్నారు. కావున ప్రతి ఒక్కరి వివరాలు ఇక్కడ తెలుపడం, వారందరి జనాజ చదవడం చాలా కష్టం. అయినా కూడ కొందరి వివరములను తెలియజేస్తాను. మిగిలిన వారి పేర్లను చదవకున్నను నేను వారిని జనాజ నమాజ్‌లో కలుపుతాను. అల్లాహ్ తాలా వారందరిని కరుణించుగాకా, వారిపై దయ చూపుగాకా!. ప్రస్తుతం కొందరి పేర్లను వారి వివరాలను మీ ముందు ప్రస్తావించెదను. వారిలో మొదటి మృతులు ముహమ్మద్ సాధిఖ్ గారు, దర్గారామ్ పూరాకు చెందినవారు. వీరు బంగ్లాదేశ్, ఢాకాకు చెందినవారు. నవంబర్ 14, 2020న 75 సంIIలో వయస్సులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. మృతులు ఇతర పదవులతో పాటు చాలా కాలం వరకు నేషనల్ సెక్రటరి వఖ్ఫే నౌ గా సేవలందించారు. వాఖ్ఫీనే నౌ తల్లిదండ్రులకు తరగతులు ఏర్పాటు చేసి, సుదూర ప్రాంతాల వరకు పర్యటనలు చేసేవారు. వారు అనారోగ్యమునకు గురి కానంత వరకు క్రమం తప్పకుండా మస్జిద్‌కు వెళ్ళేవారు. మృతులు వసియ్యత్ చేశారు. వారి జ్ఞాపకార్థం వారి శ్రీమతితో పాటు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె గలరు.

రెండవ ప్రస్తావన ముఖ్తారాC బీ బీ గారు, వీరు రషీద్ అహ్మద్ అట్వాల్ గారి శ్రీమతి. వీరు దారుల్ యమన్ రబ్వాకు చెందినవారు. వీరు నయీం బాజ్వా ప్రిన్సిపల్ జామితుల్ ముబష్షిరీన్ బుకీనా ఫాసు గారి అత్తగారు. జనవరి 16న వీరు మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. లజ్నా దారుల్ యమన్ ఘర్బికి చెందిన మజ్లిస్ ఆమ్‌లాలో మొత్తం 17 సంవత్సరాల వరకు సేవలందించు భాగ్యమును పొందారు. అనేక దేశాలలో వీరికి ఆర్థిక త్యాగాలు చేయు భాగ్యము కూడ లభించినది. అల్లాహ్ తాలా వారికి లక్షల రూపాయలలో ధన త్యాగం చేయు అవకాశమును కల్పించాడు. మృతి చెందుటకు కొన్ని గంటలకు ముందు వారికి స్పృహ వచ్చినప్పుడు వారి కుమారుడిని పిలిచి నా బంగారు గాజులు ఎక్కడ ఉన్నాయి, వాటిని విక్రయించి సదర్ సాహెబ్‌కు నగదును ఇవ్వుము, వారు ఎం.టి.ఏ కొరకు డిష్‌లను ఏర్పాటు చేయిస్తారు అని తెలిపారు. ఆ బంగారు గాజులను విక్రయించగా సుమారు 3లక్షల 50వేల రూపాయలు వచ్చాయి.

వారి ఇద్దరు కుమారులు 1995లో జర్మనీలో కారు దుర్ఘటనలో మృతి చెందారు. ఎంతో ఓర్పుతో ఆ బాధను భరించారు. ఏనాడు కూడ ఆ దుర్ఘటనను గూర్చి చర్చించలేదు. ఎలాంటి ఫిర్యాదు చేయలేదు. ఆ బాధను అల్లాహ్ తాలా యొక్క అభీష్టము మేరకు భావించి ఎంతో సహనాన్ని వహించారు. ప్రచారం చేయాలనే ఉత్సాహం, ఇష్టం అధికముగా ఉండేది. రబ్వాకు చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి గ్రామాలలో ప్రచారం చేయడం కోసం చాలా దూరం వరకు వెళ్ళేవారు. ఖుర్‌ఆన్ మజీద్‌తో చాలా ప్రేమ ఉండేది. క్రమం తప్పకుండా ఖుర్‌ఆన్ మజీద్ పఠనం చేసేవారు. వీధిలో ఉన్నటు వంటి బాలబాలికలకు ఖుర్‌ఆన్ మరియు యస్సరన్నల్ ఖుర్‌ఆన్ నేర్పించేవారు. వీరు కూడ వసియ్యత్ చేశారు. వీరి జ్ఞాపకార్థం వీరి భర్తతో పాటు ఒక కుమారుడు, నలుగురు కుమార్తెలు ఉన్నారు. ముగ్గురు కుమార్తెలు లండన్‌లో ఉన్నారు. ఒక కుమార్తె బుకీనాఫాస్‌లో ఉన్నది. ఇక్కడ ఉన్నటు వంటి వారి కుమార్తెలు కూడ జమాఅత్ సేవలో ముందున్నారు. అల్లాహ్ తాలా వీరిని కరుణించుగాకా!, వీరి స్థాయిని పెంచుగాకా!.

మరొక మృతుడు మంజూర్ అహ్మద్ షాద్ గారు. వీరు జనవరి 17న 82 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వీరి కుటుంబంలో అహ్మదియ్యత్ వీరి తండ్రి గారైన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనుచరులైన హజ్రత్ మియాC అబ్దుల్ కరీం గారి ద్వారా 1903లో ప్రవేశించినది. ఆ సమయంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కరం దీన్ వ్యాజ్యముపై జిహలం వెళ్ళారు. షాద్ గారు 1956లో కరాచికి వెళ్ళిపోయారు. అక్కడ వారు జిల్లా ఖాయిద్ కరాచిగా సేవలందించారు. అక్కడి ఖుద్దాముల్ అహ్మదియ్యాలో ఎంతో గొప్పగా సేవలందించారు,ఆ తరువాత దర్గ్ రోడ్ కాలనీకి సదర్‌గా, కరాచికి నాయబ్ అమీర్‌గా సేవలందించు భాగ్యమును కూడ పొందారు. 1984లో హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్‌రాబెహ్ రహ్మహుల్లాహ్ తాలాను సక్రా ప్రాంతంలో స్వాగతించిన బృందములో వీరు కూడ ఉన్నారు. హుజూర్ తిరిగి వెళ్ళే వరకు వీరు విమానశ్రయంలోనే ఉన్నారు. 2010లో లండన్‌కు వలస వెళ్ళారు. ఇక్కడి బైతుల్ ఫుతూహ్ హోమియోపతి డిస్పెన్సరిలో క్రమం తప్పకుండా సమయాన్ని కేటాయించేవారు. వారి చివరి క్షణాల వరకు సెక్రటరి తర్బియత్, సెక్రటరి తర్బియ్ నౌ ముబాయిన్‌గా జమాఅత్‌కు ఎనలేని సేవలందించారు. వీరు కూడ వసియ్యత్ చేశారు. వీరి ముగ్గురు మనుమలు మురబ్బిగా యు.కేలో సేవలందిస్తున్నారు. అల్లాహ్ తాలా వీరిని కూడ కరుణించుగాకా!, వీరి స్థాయిని కూడ పెంచును

గాకా!.

మరో జనాజ అబ్దుర్రహ్మాన్ సలీమ్ యు.ఎస్.ఏ. గారి సతీమణి హమీదా అఖ్తర్ జనవరి 19వ తేదీన 92 సం॥ల వయసులో మృతి చెందారు. ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. అల్లాహ్ తఆలా మృతురాలితో సుదీర్ఘ కాలము వరకు అనగా 50 సం॥లు లజ్న ఇమాఇల్లాహ్ కరాచీ, రావల్పిండిలో జనరల్ కార్యదర్శి, సదర్ లజ్న, నిగ్రాన్ ఖియాదత్ రూపంలో సేవలందించు అనుగ్రహము పొందారు. ఖిలాఫత్ పట్ల అమితాభిమానము కలిగి వుండిరి. ఖిలాఫత్‌తో ముడిపడివుండాలని పిల్లలకు కూడ చాలా గట్టిగా నొక్కి చెప్పేవారు. జీవితమంతా నమాజులకు, తహజ్జుద్‌కు కట్టుబడి వుండిరి. పవిత్ర ఖుర్ఆన్ పఠించుటకు, నేర్పించుటకు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసుకునేవారు. తమ పిల్లలకు, తమ మనుమళ్లకు, మనుమరాళ్లకు కూడ పవిత్ర ఖుర్ఆన్ చదివించిరి. ఉమ్రహ్ కూడ చేయు అనుగ్రహము పొందిరి. మృతురాలు వసియ్యత్ చేసి వుండిరి. వీరి జ్ఞాపకార్థం ఐదుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలుండిరి. వీరి సంతానములో చాలా మంది ధార్మిక సేవకులున్నారు. వివిధ పదవులను అలంకరిస్తు సేవలందించు అనుగ్రహము పొందుతున్నారు. డాక్టర్ అబ్దుస్సలాం గారు, డాక్టర్ కలీఖ్ గారు మంచి సేవలందిస్తున్నారు. మృతురాలితో అల్లాహ్ తఆలా క్షమాగుణము, కరుణతో వ్యవహరించుగాక!

మరో జనాజ గౌ॥ నాసిర్ పీటర్ లోట్సేన్ గారిది. వీరు జర్మన్ అహ్మదీయులు. వీరు జనవరి 20వ తేదీన మృతి చెందారు. ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వారి కుమార్తె ఇట్లు తెలిపిరి. 1983 సం॥లో ఒక రోజు నా తల్లిదండ్రులు నగరములోని ఒక మార్కెట్ నుండి వెలుతుండిరి. కేవలం ఒక్క బల్ల మీద పెట్టినటువంటి ఒక స్టాల్‌పై వారు చూపు పడినది. దానిపై కొన్ని సమాచార పుస్తకములు పెట్టివుండెను. దాని వెనుక ఇద్దరు విదేశీ నవయువకులు నిలబడి వుండిరి. వారితో వారు పరిచయం చేసుకొనగా ఇది అహ్మదియ్య జమాఅత్ ప్రచార స్టాల్ అని వారికి తెలిసినది. కావున ఆ నవయువకులతో కొన్ని ప్రశ్నలు చేసిన తర్వాత కొంత లిటరేచర్ వారితో తీసుకొనిరి. లిటరేచ్ చదివిన తర్వాత మరల వారిని సంప్రదించి వారితో భేటి అయిరి. ఆ ముగ్గురు వారిని భోజనము కొరకు తమ నివాసానికి ఆహ్వానించిరి. రమజాన్ నెల గడుస్తుండెను. కావున ఇఫ్తార్ సమయంలో నా తల్లిదండ్రులు వారింటికి వెళ్లిరి. వారు నేలపై పాత పత్రికలు పేర్చి భోజనము వడ్డించిరి. కూర్చొనుటకు స్థలం లేకుండెను. క్రింద నేలపై మ్యాట్‌మీదనే పాత పత్రికలు పరిచి భోజన ఏర్పాట్లు చేసి వుండిరి. నా తల్లిదండ్రులకు ఆహారము బాగా నచ్చెను. అంతకంటే ఎక్కువ వారి సాదాతనము, ఆతిథ్యము నచ్చెను. దాని ఆనందము ఎక్కువ కలిగెను. ఇంకా ఇట్లు తెలిపిరి. భోజనము తర్వాత కూడ సంభాషించుకొనిరి. ఇంటికి రాకపోకలు మొదలయ్యెను. కొన్ని నెలల వరకు పరిశోధన, పఠనము తర్వాత 1984 సం॥లో నా తల్లిదండ్రులు బైఅత్ చేసి అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌లో ప్రవేశించిరి. ఇది పండుగ సందర్భము. స్థానిక స్నేహితులతో కలిసి నాసిర్ గారు హంబర్గ్ వెళ్లి, బైఅత్ చేయు సత్కారము పొందిరి. ఒక సారి జల్సా సాలానా సందర్భమున ఉపన్యాసము చేయు అవకాశము కూడ వారికి లభించినది. నా తల్లికి ధర్మము పట్ల ప్రత్యేక ఆసక్తి వుండెను. సత్యమైన ధర్మపు అన్వేషణ పలితంగా వారికి అహ్మదియ్యత్ పట్ల ఆసక్తి కలిగినది. అనంతరం వారికి సజీవమైన దేవునితో సజీవమైన సందబంధము ఏర్పడినది. దుఆ ఆమోద సంకేతము అనేక సార్లు చూశారు. అల్లాహ్ తఆలా కూడ ఎలా సంకేతములు చూపుతాడో చూడండి. వారింకా ఇట్లు తెలిపిరి. నా తల్లికి ఒక కన్ను కనిపించేది కాదు. 1986 సం॥లో జల్సా సాలానా యు.కే.లో పాల్గొనిరి. అప్పుడు అకస్మాత్తుగా వారి చూపు తిరిగి వచ్చినది. అంతకుముందు కన్ను మొత్తం మూసి వుండెను. తర్వాత అదే కన్నుతో కొంచెం చూపు రావడం మొదలయ్యెను. ఒకరి కన్ను చూపు పూర్తిగా పోయిన తర్వాత ఈ విషయము అమెకు మహిమ కంటే తక్కువ కాదు. చూపు పోయి పదకొండు సంవత్సరములు గడిచిన తర్వాత ఈ మహిమ సంభవించినది. దుఆల వల్ల మాత్రమే, జల్సా సాలానాలో వచ్చి దుఆలు చేసినందున మాత్రమే నాకీ శుభము కలిగినదని వారు చెప్పారు.

వారు లండన్‌లో ఒక జర్మన్ అహ్మదీయురాలు ఖదీజా గృహములో విడిది చేసేవారు. ఒక రోజుల నా తల్లిదండ్రులు వహారము కొరకు ఇంటి నుండి బయటకు వెళ్లగా చాలా దూరము వెళ్లిపోయిరి. తిరిగి రావడానికి దారి మరచిపోయిరి. చీకటు పడుతున్న కొద్ది వారి ఆందోళన సైతం పెరుగుతుండెను. తీవ్రమైన ట్రాఫపిక్ రద్దీ వున్న దారిలో వారు నిలబడి వుండిరి. ఎక్కడ వున్నారో తెలియలేదు. మరింత చీకటి పడిన తర్వాత దారి తప్పిపోయిన పరిస్థితిలో మనమిప్పుడు దుఆ చేద్దామని నా తల్లి చెప్పిరి. దుఆ ముగించుకోగానే గౌ॥ ఖదీజా గారి అల్లుడు తన వాహనము తీసుకొని వారి ముందు నిలబడి వుండిరి. నేను మిమ్ములను ఇంటికి తీసుకెళ్తాను. రండి బండ్లో కూర్చోండని వారు చెప్పిరి. దుఆ ఆమోద ఈ దృశ్యము వారి విశ్వాసమును మరింత పెంచి బలపర్చెను. లయీఖ్ మునీర్ జర్మనీ మురబ్బి గారిట్లు వ్రాసిరి. లేట్సన్ గారి కుటుంబము మొత్తం అహ్మదియ్యత్‌లో చేరెను. జర్మన్ అహ్మదీ అయిన కుటుంబము ఇదొక్కటే అని అప్పుడు మేము చెప్పుకునేవారము. వారు చాలా వినయము కలిగిన తక్కువ మాట్లాడే మంచి వ్యక్తులు. ఆర్థిక త్యాగములో కూడ లేట్సన్ గారు ముందుండేవారు. ప్రచార కార్యక్రమాలలో ప్రసంగములు చేసేవారు. వారి సమక్షములో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పేరు ప్రస్తావించినప్పుడు వారి కండ్లలో కన్నీటి తడి కనిపించేది. ఒక ప్రచార మీటింగులో మృతుడు ఇస్లామీయ బోధనలను ఎంతో అందంగా ప్రవేశపెట్టిరి. విన్నటువంటి 70 సం॥ల ఒక జర్మన్ నా దగ్గరకు వచ్చి నాకిట్లు చెప్పెను. ఇస్లాం గురించి నాకు నేడు లభించినటువంటి విషయములు ఇంతకు ముందు ఎన్నడు లభించలేదు. అల్లాహ్ తఆలా వారితో క్షమాగుణము, కరుణతో వ్యవహరించుగాక! వారి సంతానమును కూడ అహ్మదియ్యత్‌పై స్థిరంగా వుండుటకు అనుగ్రహించుగాక!

మరో జనాజ ఖలీల్ అహ్మద్ తన్వీర్ మురబ్బి సిల్సిల వైస్ ప్రిన్సిపల్ జామిఅహ్ రబ్వా గారి సతీమణి గౌ॥ రజ్యా తన్వీర్ కనడా గారిది. 27 జనవరి తేదీన 58 సం॥ల వయసులో కెనడాలో మృతి చెందారు. మృతురాలికి బాల్యము నుండే ధార్మిక పనులలో చాలా ఉత్సాహము వుండెను. అది మరణము వరకు కొనసాగెను. లజ్న ఇమాఇల్లాహ్ పాకిస్తాన్ కార్యాలయము, మిస్బాహ్ మాసపత్రిక కార్యాలయములో వివిధ శాఖలలో క్లర్క్, అకౌంటెంట్‌గా సేవలందించు అనుగ్రహము వీరికి లభించినది. అనారోగ్యానికి గురయ్యేంత వరకు జమాఅత్‌కు ఈ సేవలు వారు కొనసాగించిరి. హజ్రత్ ఛోటీ ఆపపాతో కలిసి చాలా సేవంలదించు అనుగ్రహము వీరికి లభించినది. చాలా నేర్చుకునే అవకాశము లభించినది. వారి దుఆలు పొందు అనుగ్రహము వీరికి లభించినది. అల్లాహ్ తఆలా వారితో క్షమాగుణము, కరుణతో వ్యవహరించుగాక!

మరో జనాజ మియాఁ మన్జూర్ అహ్మద్ ఘాలిబ్ గారిది. వీరు మియాఁ షేర్ ముహమ్మద్ ఆఫ్ దూదహ్ జిల్లా సర్గోదహ్ గారి కుమారులు. ఫిబ్రవరి 7వ తేదీన మృతి చెందారు. ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. 1955 సం॥లో అహ్మదియ్యత్ స్వీకరించు అనుగ్రహము వీరి పెద్ద సోదరునికి లభించెను. పెద్ద సోదరునితో వీరు రబ్వా వెళ్తుండేవారు. అక్కడ వారు కూడ బైఅత్ చేసిరి. వారి పెద్ద కుమారులు బషీర్ అహ్మద్ బెల్జియమ్ గారిట్లు వ్రాసిరి. వారు ఖిలాఫత్ పట్ల అమితాభిమానము కలిగి వుండిరి. ఖిలాఫత్ విధేయతలో ఎలాంటి పరమార్థము వెతికేవారు కాదు. వున్నది వున్నట్లుగానే ఆచరించాలని భావించేవారు. నాకు వ్యక్తిగతంగా కూడ వారు తెలుసు. చాలా వినయము, విశ్వసనీయతతో జమాఅత్‌నకు సేవలందించేవారు. ఖిలాఫత్‌కు విధేయులుగా వుండిరి. ధర్మమునకు ప్రాపంచికముపై ప్రాధాన్యతనిచ్చేవారు. ధార్మక సేవలకులు. అతిథిమర్యాదలు చేసేవారు. సాదా స్వభాకిలు, పేదల పెన్నిధి, కలిసి మెలిసి వుండేవారు, ఎంతో మృదుస్వభావికులు, అందరి మన్ననలు పొందినవారు. అల్లాహ్ తఆలా కృపానుసారము ఖుద్దాముల్ అహ్మదియ్యలో, అన్సారుల్లాహ్‌లో జిల్లా సర్గోధా స్థాయిలో ఆర్థిక కార్యదర్శి, వఖ్ఫె జదీద్ కార్యదర్శి, తహ్రీకె జదీద్ కార్యదర్శిగా సేవలందించు అనుగ్రహము పొందిరి. చాలా ఉత్తమ రీతిలో వారు సవలందించారు. వారి ఒక మనుమడు, (పోతా) సఫీర్ అహ్మద్ ఇక్కడ మురబ్బి సిల్సిహ్‌గా వున్నాడు. ప్రస్తుతం ఎపి.ఎస్.లో పని చేస్తున్నాడు. అల్లాహ్ తఆలా మృతునితో క్షమాగుణము, కరుణతో వ్యవహరించుగాక!

మరో జనాజ గౌ॥ బుష్రా హమీద్ అన్వర్ అదనీ గారిది. వీరు ఎమ్.టి.ఏ.లో మన సేవకులైన హమీద్ అన్వర్ అదన్ యెమెన్ గారి భార్య. వాలంటీర్ అయిన గౌ॥ ముహమ్మద్ అహ్మద్ అన్వర్ గారి తల్లి వీరు. వీరు మునీర్ అహ్మద్ ఔదహ్ డైరెక్టర్ ఎమ్.టి.ఏ.ప్రొడక్షన్ గారి అత్తమ్మ. 69 సం॥ల వయసులో ఫిబ్రవరి 14వ తేదీన వీరు మృతి చెందారు. ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వీరు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనుచరులైన హజ్రత్ హాజీ ముహమ్మద్ దీన్ దయాల్వీ గారి, హజ్రత్ హుసేన్ బీబీ గారి మనుమరాలు. ఎమ్.టి.ఏ.లో కూడ సేవలందించు అనుగ్రహము పొందిరి. లిఖాఉ మఅల్ అరబ్ ప్రసారాల మొత్తం డాటాను ట్రాన్సఫర్ చేయుటకు వీరికి వరుసగా సుదీర్ఘ కాలము వరకు సేవలందించు అనుగ్రహము లభించినది. దీనికితోడు అల్ అరబియ్యహ్‌లో కూడ సేవలందిస్తుండిరి. అన్ని రకాల జమాఅత్ సేవలందించుటలో వీరు సంతోషపడేవారు. చాలా సహనశీలురు, కృతజ్ఞత భావము కలిగి వుండిరి. అల్లాహ్ తఆలా మృతురాలితో క్షమాగుణము, కరుణతో వ్యవహరించుగాక!

మరో జనాజ ముహమ్మద్ అఫ్జల్ జఫర్ మురబ్బి సిల్సిలహ్ ఎల్డొరీడ్

కెనడా గారి భార్య గౌ॥ నూరుస్సాహుజ్జఫర్ గారిది. మార్చి 25వ తేదీన 62 సం॥ల వయసులో మృతి చెందారు. ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వీరు కీ॥ శే॥ మౌలానా ముహమ్మద్ సయీద్ అన్సారి మురబ్బి సిల్సిలహ్ గారి కనిష్ట కుమార్తె. కీ॥ శే॥ నసీమ్ బాజ్వా ఇంగ్లాండ్ గారి చిన్న మరదలు. వీరి భర్త ముహమ్మద్ అఫ్జల్ గారిట్లు వ్రాసిరి. అల్లాహ్ తఆలా కృపానుసారము ఐదు పూటల నమాజులు, తహజ్జుద్‌కు కట్టుబడి వుండిరి. ప్రతిరోజు క్రమం తప్పకుండా పవిత్ర ఖుర్ఆన్ పఠించేవారు. దుఆలపై ఎంతో గట్టి నమ్మకముండెను. తాము స్వయంగా దుఆలలో నిమగ్నమవ్వడమే కాక పిల్లలకు కూడ దుఆల గురించి చెప్పేవారు. క్రమం తప్పకుండా వర్తమాన ఖలీఫాల ఖుత్బాలు వినేవారు. పిల్లల శిక్షణ కొరకు తర్వాత ముఖ్యాంశములు చెప్పేవారు. చరిత్ర, హదీసుల నుండి విశ్వాసభరిత సంఘటనలు పిల్లలకు వినిపించేవారు. ధార్మిక సేవ, ఖిలాఫత్ విధేయత గురించి పిల్లలకు చెప్పేవారు. అల్లాహ్ తఆలా కృపానుసారము వసియ్యత్ చేసి వుండిరి. చందాలు క్రమం తప్పకుండా చెల్లించేవారు. ప్రతి ఆర్థిక పిలుపులో పాల్గొనేవారు. అతిథి మర్యాదలలో అల్లాహ్ తఆలా వారికి చాలా విశాల మనసు ప్రసాదించెను. భర్త ఇంకా ఇట్లు తెలిపిరి. మృతురాలితో నేను 21 సం॥లు సహచరునిగా జీవితము గడిపినాను. ఇందులో ఆమె చాలా సానుభూతిపరురాలు, ప్రశంసనీయమైన రీతిలో వ్యవహరించిరి. ఈ జీవితము చాలా ప్రశంసనీయంగా వుండెను. జఫర్ గారి మొదటి భార్య వీరు ఫిజీలో ముబల్లిఘ్‌గా వున్నప్పుడు అక్కడ ఒక ప్రమాదంలో ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారునితో సహా అనగా నలుగురు పిల్లలతో పాటు అమరులైరి. ఇది వారి రెండో వివాహము. మొదటి భార్యతో వున్నటువంటి ఇద్దరు అమ్మాయిలను వీరు స్వంత తల్లి వలె ప్రేమించిరి. ఆమె మా తల్లి కాదని ఎన్నడు మాకు భావన కలుగనివ్వలేదని పిల్లలు సైతం వ్యక్తపరుస్తారు. వారిని చక్కగా తీర్చి దిద్ది, వారిని మంచి చదువులు చదివించిరి. పిల్లలతోనే కాక నా మాజీ అత్తవారింటితో కూడ ఎంతో గొప్పగా వ్యవహరించిరి. కావున వారు సైతం వారి సత్ప్రవర్తనలతో ముగ్ధులైరి. వారి కుమార్తె ఇట్లనిరి. వీరు మా జీవితములో వచ్చినప్పుడు ఒక ఆశాజ్యోతి, ఒక ఉపకారి అయిన తల్లి వలె వచ్చిరి. మా నిజమైన తల్లి లేని లోటు మాకెన్నడు తెలియకుండా మాతో వ్యవహరించిరి. వారికి స్వంత కుమార్తె కూడ అకరుండిరి. కాని ముగ్గురు కుమార్తెలలో ఎన్నడు తేడా చూపించలేదు. నిస్వార్థము, త్యాగస్ఫూర్తి గల మహిళగా వుండిరి. అల్లాహ్ తఆలా ఉనికిపై నమ్మకము, అహ్మదియ్య ఖిలాఫత్‌తో ముడిపడి వుండుట, ధార్మిక బోధనలను పాటించాలని నొక్కి చెప్పేవారు. బంధుత్వము, దాని గొప్పతనము గురించి పాఠము చెప్పేవారు. అల్లాహ్ తఆలా మృతురాలితో క్షమాగుణము, కరుణతో వ్యవహరించుగాక!

మరో జనాజ సుల్తాన్ అలీ రైహాన్ గారిది. వీరు ముహమ్మద్ అహ్మద్ నయీమ్ మురబ్బి సిల్సిలహ్ కేంద్ర అరబి డెస్క్ యు.కె. గారి తండ్రి. మార్చి 26వ తేదీన 83 సం॥ల వయసులో మృతి చెందారు. ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. ముహమ్మద్ అహ్మద్ గారిట్లు వ్రాసిరి. మా పెద్ద నాన్న గారు స్వయంగా పరిశోధన చేసి 1958 సం॥లో బైఅత్ చేసిరి. తర్వాత మా తండ్రి గారికి సందేశము అందించిరి. రబ్వా జల్సకు పంపించిరి. ఒకటి రెండు పుస్తకములు చదువుటకు ఇచ్చిరి. తర్వాత అల్లాహ్ తఆలా కృపానుసారము వీరి తండ్రి కూడ బైఅత్ చేసిరి. ఇంకా ఇట్లు తెలిపిరి. బైఅత్ తర్వాత ఇద్దరు సోదరులు తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొనిరి. హత్య చేయుటకు కూడ ప్రయత్నములు జరిగినవి. కాని అల్లాహ్ తఆలా రక్షించెను. ఇద్దరు యువకులను మీరు హత్య చేయలేరా? అని మౌల్వీలు గ్రామానికి వచ్చి ప్రజలతో అనేవారు. కాని అల్లాహ్ తఆలా వారిని రక్షించెను. ఇంత జరిగినను వారు అహ్మదియేతర బంధువులతో, గ్రామస్తులతో తమ సంప్రదింపులను వీడలేదు. వారి శత్రుత్వమును లెక్క చేయకుండా వారితో మంచిగా వ్యవహరించిరి. వీరికి ఇద్దరు కుమారులు, ఆరుగురు కుమార్తెలున్నారు. అల్లాహ్ తఆలా మృతునితో క్షమాగుణము, కరుణతో వ్యవహరించుగాక! ముహమ్మద్ అహ్మద్ నయీమ్ గారు కూడ తమ తండ్రి జనాజలో పాల్గొనలేక పోయారు.

మరో జనాజ మౌల్వీ గులాం ఖాదిర్ మురబ్బి సిల్సిలహ్ వఖ్ఫె జిందగీ ఆఫ్ కాలాబన్ జిల్లా రాజోరీ జమ్ము కాశ్మీర్ గారిది. మార్చి 26వ తేదీన 56 సం॥ల వయసులో మృతి చెందారు. ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. మౌల్వీ గులాం ఖాదిర్ గారి వంశములో అహ్మదియ్యత్ వీరి దాద గౌ॥ బహాదుర్ అలీ గారి ద్వారా ప్రవేశించినది. ఈ వంశపు 13 మంది అల్లాహ్ తఆలా కృపానుసారము జమాఅత్ సేవలో నిమగ్నమై వున్నారు. ముబల్లిఘ్‌గా 34 సం॥లు ఆరు నెలల పాటు వీరికి సేవలందించు అనుగ్రహము లభించినది. మృతులను ఎక్కడ నియమించినను అక్కడ చిరునవ్వుతో, పూర్తి శ్రమ, కష్టపడి శిక్షణ, సంస్కరణ బాధ్యతను చివరి వరకు నెవేర్చిరి. ప్రచారములో మంచి నైపుణ్యము కలిగి వుండిరి. ప్రచార మైదానములో ఎదురయ్యే ఇబ్బందులు, వ్యతిరేకతలను గట్టిగా ఎదుర్కొని పోటీ పడేవారు. చాలా సహనశీలురు, తక్కువలోనే తృప్తి పడేవారు, నిర్భయులైన ముబల్లిఘ్‌గా వుండిరి. వీరి జ్ఞాపకార్థం ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలున్నారు. ఒక కుమారుడు బషీరుద్దీన్ ఖాదిర్ జామిఅహ్ అహ్మదియ్య ఖాదియాన్‌లో చివరి తరగతిలో చదువుతున్నాడు. అల్లాహ్ తఆలా మృతునితో క్షమాగుణము, కరుణతో వ్యవహరించుగాక!

మరో జనాజ ముహమ్మద్ సాదిఖ్ ఆరిఫ్ దర్వేష్ ఖాదియాన్ గారి భార్య మహ్మూదహ్ బేగం గారిది. వీరు ఏప్రిల్ ఒకటవ తేదీన 85 సం॥ల వయసులో గుండె ఆగిపోవడంతో మృతి చెందారు. ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. మృతురాలు హజ్రత్ ఖాజీ అష్రఫ్ అలీ గారు రజియల్లాహు అన్‌హు అనుచరులు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అలీ ఖేడా గ్రామము జిల్లా మ్యాన్‌పూర్ ఉత్తర ప్రదేశ్ రాష్ట్రము వారి మనుమరాలు. (పోతీ). కీ॥ శే॥ ఖాజీ షాద్ బఖ్ష్ గారి కుమార్తె. వీరి వివాహము కీ॥ శే॥ ముహమ్మద్ ఆరిఫ్ సాధిఖ్ దర్వేష్ గారితో అయినది. మృతురాలు దర్వేషీ కాలమును తమ భర్తతో కలిసి ఎంతో సహనము, కృతజ్ఞతతో గడిపారు. ఆకలితో వుండవలసి వచ్చినను ఓర్పును కోల్పోలేదు. ఎన్నడు ఒకరి ముందు తమ ఇబ్బందులను గూర్చి ఫిర్యాదు చేయలేదు. నమాజులకు గట్టిగా కట్టుబడి వుండేవారు. చివరి వ్యాధిలో సైతం నమాజుల కొరకు చాలా వ్యాకులత చెందేవారు. పవిత్ర ఖుర్ఆన్ పఠనము కొరకు చాలా ఏర్పాట్లు చేసుకునేవారు. క్రమం తప్పకుండా చందాలు చెల్లించేవారు. ఖిలాఫత్ పట్ల అమితాభిమానము కలిగి వుండిరి. పిల్లలకు సైతం ఈ విషయములో ఆదేశించేవారు. మృతురాలు వసియ్యత్ చేసి వుండిరి. వీరి జ్ఞాపకార్థం ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలున్నారు. అల్లాహ్ తఆలా మృతురాలితో క్షమాగుణము, కరుణతో వ్యవహరించుగాక!

మరో జనాజ ఖాలిద్ సాదుల్లాహ్ అల్‌మిస్రీ ఉర్దన్ గారిది. వీరు కొద్ది రోజుల క్రితం 60 సం॥ల వయసులో మృతి చెందారు. ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వీరు తమ వంశములో మొదటి అహ్మదీయులు. చాలా వినమ్రులు, నమాజులకు కట్టుబడి వుండేవారు. చందాలు క్రమం తప్పకుండా చెల్లించేవారు. జమాఅత్ వ్యవస్థను గౌరవించేవారు. మంచి హాస్య స్వభావికులు, అతిథి మర్యాదలు చేసేవారు, కలిసి మెలిసి వుండేవారు. మృదు స్వభావము కలిగి వుండిరి. చాలా తక్కువగా మాట్లాడేవారు. వర్తమాన ఖలీఫా మాటను వారు గట్టి తీర్పుగా భావించేవారు. ఎమ్.టి.ఏ.లో ప్రత్యేకంగా క్రమం తప్పకుండా ఖుబ్బా జుమాను తిలకించేవారు. అల్లాహ్ తఆలా వారితో క్షమాగుణము, కరుణతో వ్యవహరించుగాక!

మరో జనాజ గౌ॥ ముహమ్మద్ మునీర్ దారుల్ ఫజల్ రబ్వా గారిది. 73 సం॥ల వయసులో ఏప్రిల్ ఒకటవ తేదీన మృతి చెందారు. ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. 1972 సం॥లో వీరు హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ రహిమహుల్లాహు తఆలా హస్తమున బైఅత్ చేసిరి. వారి మిగతా వంశస్తులు అహ్మదీయులు కాకుండెను. అందుకే వారు వారిని అనేక సార్లు తీవ్రంగా టార్చర్ చేశారు. మీరు అహ్మదియ్యత్‌ను వీడినచో మేము మీకు ఎంత ధనమిచ్చెదనమనగా మీ పిల్లలు కూడ సంపాదించాల్సిన అవసరం లేదని ఆఫర్ ఇచ్చిరి. కాని వారు అహ్మదియ్యత్‌పై స్థిరంగా నిలబడిరి. వారి కుమార్తె ఖమర్ మునీర్ గారు ఇక్కడ ఇస్లామాబాద్‌లో పని చేస్తున్న మన జీవిత సమర్పితులైన సేవకుని భార్య. తాహిర్






**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలవు).**

వఖాస్ అని ఒక కుమారుడున్నాడు. అతడు కూడ జీవిత సమర్పితుడే. అల్లాహ్ తఆలా మృతునితో క్షమాగుణము, కరుణతో వ్యవహరించుగాక! చాలా పున్యస్తులు, వినమ్రులుగా వుండిరి. ఎల్లప్పుడు నవ్వుతూనే వుండేవారు. ఎప్పుడు ఏ విషయములో కోపగించుకునేవారు కాదు. ఐదు పూటల నమాజులు సలుపేవారు. నిర్ణీత సమయములో చందాలన్ని చెల్లించేవారు. వారి బంధువులు హాఫిజ్ సయీదుర్రహ్మాన్ గారిట్లనిరి. నా తండ్రి వారికి పని నేర్పించిరి. ఎందుకనగా వారి అహ్మదియేతర బంధువుల వారితో మంచిగా వ్యవహరించేవారు కాదు. కావున వారు మా తండ్రి గారి వద్దకు వచ్చేసిరి. వారి దుకాణము సమీపములోనే వుండెను. తమ దుకాణములో వారికి పని నేర్పించిరి. అనంతరం వారి ఇంట్లోనే వుండడం మొదలు పెట్టిరి. క్రమం తప్పకుండా నమాజుల కొరకు మస్జిద్ వెళ్లేవారు. మొదటి వరుసలలో కూర్చునేవారు. ప్రచారము పట్ల కూడ చాలా ఆసక్తి వుండెను. ప్రచారము కొరకు తమ భార్యతో కలిసి రబ్వాకు సమీపములో వున్న గ్రామాలకు వెళ్లేవారు. అల్లాహ్ తఆలా వారితో క్షమాగుణము, కరుణతో వ్యవహరించుగాక!

మరో జనాజ మాస్టర్ నజీర్ అహ్మద్ దారుల్ బరకాత్ రబ్వా గారిది. ఏప్రిల్ 4వ తేదీన 80 సం॥ల వయసులో మృతి చెందిరి. ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వీరి వంశములో అహ్మదియ్యత్ వీరి తండ్రి మియాఁ ఉమర్ దీన్ వల్లు మియాఁ కరమ్ దీన్ గారు ఆఫ్ దత్తాజైద్‌కల జిల్లా సియాల్కోట్ ద్వారా ప్రవేశించినది. వారు 15 సం॥ వయసులో మార్గదర్శనము పొందిరి. 1914 లేదా 15లో జల్స సాలానాకు వెళ్లి ద్వితీయ ఉత్తరాధికారి హస్తమున బైఅత్ చేసిరి. స్వప్నము ద్వారా వారికి మార్గదర్శనము లభించినది. మాస్టర్ నజీర్ గారు సర్‌గోధాలో 1999 సం॥లో నివాసము ఏర్పాటు చేసుకున్నప్పుడు అక్కడ వారు పాఠశాల ఉపాధ్యాయుల ద్వారా బహిష్కరణకు గురైరి. అదే పాఠశాలలో 9 సం॥ల నసీర్ అహ్‌మద్ నామము గల వారి కుమారుణ్ణి ఒక విద్యార్థి కత్తిపోటుతో గాయపర్చెను. అప్పుడు మాస్టర్ గారు చాలా సహనమును ప్రదర్శించిరి. ఈ కుమారుడు అప్పుడు బ్రతికినను తర్వాత జ్వరముతో మృతి చెందెను. ఆ కుమారుని భౌతిక కాయమును సమాధిలో దించుతు చాలా సహనము, ధైర్యముతో వారిట్లనిరి. బిడ్డా! నువ్వు తన శరీరముపై జమాఅత్ సత్య సంకేతమును తీసుకొన్ని వెళ్తున్నందుకు నాకు సంతోషంగా వుంది. వీరు ఆ గ్రామములో ఉపాధ్యాయులుగా వున్నంత వరకు ఆ గ్రామము కొరకు ముఅల్లిమ్ లేదా మురబ్బి అసవరము పడలేదు. వారు స్వయంగా ఈ బాధ్యతలన్నిటిని నిర్వర్తించేవారు. తర్వాత వారి తబాదిల రబ్వాకు సమీపములో అయినది. కావున అప్పుడు వారు రబ్వాకు నివాసము మార్చుకొనిరి. అక్కడ కూడ సేవలందిస్తుండిరి. అనేక బాల బాలికలకు పవిత్ర ఖుర్ఆన్ చదివించిరి. పదవి విరమణ పొందిన తర్వాత ఖారి ఆషిఖ్ గారితో తర్తీల్ నేర్చుకొనిరి. అనంతరం వీధిలో తర్తీలుల్ ఖుర్ఆన్ తరగతులు మొదలు పెట్టిరి. పదవి తరగతిలో ఉత్తీర్ణులైన ఏ బాల బాలిక పవిత్ర ఖుర్ఆన్ చదవవండం రాకుండా వుండకూడదని ప్రయత్నించేవారు. ఇలా ఎవరైనా వున్నచో అతని ఇంటికి చేరుకొని అతనికి ఖుర్ఆన్ చదివించేవారు. చిన్న వయసు నుండే తహజ్జుద్ చదివేవారు. కరోనా వలన 60 సం॥లు పైబడిన వారు మస్‌జిద్‌నకు రాకూడదని ఆంక్షలు విధించినప్పుడు తమ ఇంట్లోనే మాజమాఅత్ నమాజుల కొరకు ఏర్పాట్లు చేసుకొని, నమాజులు, జుమా నమాజ్ సలుపేవారు. ఒక స్వప్నము వలన నేను 80 సం॥ల వయసులో మృతి చెందుతానని వారికి నమ్మకముండెను. అలాగే జరిగింది. వారికి ముగ్గురు కుమారులు ఒక కుమార్తె వున్నారు బహుశాః. వారి ముగు కుమారులు కూడ జీవిత సమర్పితులే. ఒకరు అజీజ్ గారు ఇక్కడ మన ఇస్లామాబాద్‌లోనే సేవలందిస్తున్నారు. రెండవ కుమారుడు నసీమ్ అహ్మద్ గారు రబ్వాలోనే మురబ్బి సిల్సిలహ్‌గా వున్నారు. మూడవ కుమారుడు సయీద్ అదీల్ గారు కూడ నైజేరియాలో మురబ్బి సిల్సిలహ్‌గా వున్నారు. వీరు కూడ సమాధి చేస్తున్నప్పుడు హాజరు కాలేక పోయారు. అల్లాహ్ తఆలా మృతునితో క్షమాగుణము, కరుణతో వ్యవహరించుగాక! వీరి బంధువులందరికి సహనము, ధైర్యము అనుగ్రహించుగాక! వారి సత్కార్యములను కొనసాగించుటకు అనుగ్రహించుగాక!. --- ఖుత్బా సానియా ---

| పవిత్ర ఖుర్ఆన్ బోధనలు | ఓ జనులారా! మీ ప్రభువు నుండి మీ వద్దకు సత్యముతో ప్రవక్త వచ్చియున్నాడు. కనుక విశ్వసింపుడు. ఇది మీకు మంచిది. అయిననూ మీరు నిరాకరించినచో భూమ్యా కాశముల యందున్న దంతయు నిశ్చయముగా అల్లాహ్‌దే. (నిసా: 171). |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

**శుభప్రదమైన 30 రోజుల చాలెంజ్!**

రమజానుల్ ముబారక్ అనగా ఆధ్యాత్మిక వసంత ఋతువు.
నిష్ఠాపరుడిగా మారుటకు అమోఘమైన చిట్కా.
దేవుని సామీప్యతను పొందుటకు మరియు అతనితో అనుబంధమును పటిష్టము చేసుకొనుటకు సువర్ణ అవకాశం.
ఫిదియా మరియు ఫిత్రాన, జకాత్‌ల వైపు ప్రత్యేక శ్రద్ధ.

ఉపవాస ఉద్దేశాలు:

1) మనస్సును పవిత్రముగా చేసుకోవడం లేదా మనస్సును చక్క దిద్దుకోవడం.
2) ఆరోగ్య పరిరక్షణ.
3) సహనం, ధీరత్వ శక్తులను పెంపొంది ంచుకోవడం.
4) పేదల బాధలను అర్థం చేసుకొనుట.
5 ) సంపన్నులు మరియు క్రింది తరగతుల మధ్య సమన్వయ బోధనలు.
6) ప్రకాశించు హృదయం. (దివ్యదృష్టి శక్తిని పెంపొందించు కోవడం)

1- ఈ రమజాన్ మాసంలో పవిత్ర ఖుర్ఆన్ పఠనమును ఒక్కసారి అయినా పూర్తి చేయాలి.

2- ఖుర్ఆన్ చదవడం రాని వారు ఈ మాసంలో యస్సర్నల్ ఖుర్ఆన్‌ను పూర్తి చేయుటకైన ప్రయత్నించాలి.

3- అరబి భాషలో ఖుర్ఆన్ చదవడం రాని వారు తెలుగు భాషలోని అనువాదంను ఒకసారి పూర్తిగా చదవాలి.

4- ప్రతి రోజు అధికముగా దురూద్ షరీఫ్‌ను పఠించాలి.

5- ప్రతి రోజు కొన్ని నిమిషాలు ఏకాంతంలో కూర్చొని శక్తి వంతమైన సృష్టిని పరిశీలిస్తూ, దేవుని లక్షణాలను గుర్తుచేసుకుంటూ ఆయా లక్షణాలకు అనుగుణముగా దుఆలు చేసుకోవాలి.

6- తహజ్జుద్ మరియు ఇతర నవాఫిల్ నమాజ్‌లను క్రమం తప్పకుండా సల్పుటకు ప్రయత్నించవలెను.

7- ఈ రమజాన్ మాసంలో ఏదేని ఒక సత్కార్యమును అలవర్చు కోవలెను. అదే విధముగా మన ఆధ్యాత్మిక ఎదుగుదలకు అడ్డుపడు తున్న ఒక చెడును వదిలివేయుటకు ప్రయత్నిం చవలెను.

8- అన్ని రకాల వృధా పనుల నుండి దూరముండవలెను.

9- ఈ రమజాన్ మాసంలో దైవ మార్గంలో ఖర్చు చేయండి. ప్రత్యేకించి తమ బంధువులకు, పొరుగువారికి, పేదలకు ప్రాధాన్యత నివ్వండి.

**దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు:**

సయ్యదినా హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పినారు: అన్నపానియాల సేవన నుండి దూర ముండడమే ఉపవాసం అనబడదు. అందుకు అన్ని రకాల అనవసర విషయాలను మాట్లాడడం, అశ్లీలతను చర్చించడం వంటి వాటిని వదిలి వేయడం అనే అర్థం కూడ ఉపవాసంలో గలదు. కావున ఓ ఉపవాస దీక్షులారా! ఒకవేళ ఎవరైనా మిమ్ములను దూషించినను, రెచ్చగొట్టినను, అతనితో నేను ఉపవాస దీక్షను పాటిస్తున్నానని తెల్పుము. ఎవరైతే ఉపవాస దీక్షలో ఉండి కూడ దూషించడం, ద్వేషించడం చేయుదురో వారి ఉపవాసం కేవలం ఆకలి దప్పికలతో ఉండడమే అనబడుతుంది. ఫలితముగా వారికి ఎలాంటి ప్రయోజనము చేకూరదు.

| పవిత్ర ఖుర్ఆన్ బోధనలు | ముందు విశ్వసించి, తరువాత విశ్వాసరహితులై, తిరిగి విశ్వసించి, మరల విశ్వాస రహితులై, విశ్వాసరాహిత్యమును పెంపొం దించుకొను వారిని నిశ్చయముగా అల్లాహ్ ఎన్నడును క్షమించడు. వారికి సరియైన మార్గమును చూపడు. (నిసా: 138) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

**1, బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీం. అల్ హమ్దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్. అర్రహ్మానిర్రహీం. మాలికి యౌమిద్దిన్. ఇయ్యాక నాబుదు, వ ఇయ్యాక నస్తయీన్. ఇహ్దినస్సిరాతల్ ముస్తఖీమ, సిరాతల్లజీన అన్అమ్త అలైహిం, ఘైరిల్ మఘ్జూబి అలైహిం వలజ్జాలీన్. (ఆమీన్ )**

**అనువాదము:** అపార దయామయుడు అడుగనిదే ఇచ్చువాడు పరమ కారుణ్యమూర్తి అల్లాహ్ పేర, ఆ సకల లోకాల సంరక్షకునికే సకల సంకీర్తనలు. అపార దయామయుడు, పరమ కారుణ్యమూర్తి. అంతిమ దినమున జరుగు ధర్మ నిర్ణయమునకు అధినేత. మేము నిన్నే ఆరాధింతుము. మేము నీ సహాయమునే అర్జింతుము. మమ్ము సత్పధమున నడిపించుము. నీ అనుగ్రహమునకు పాత్రులైన వారు ప్రవర్తించు మార్గమునందును, నీనిరాకరణమునకు గురి కాని వారి మార్గమునందును, సత్పధమును వదలనివారి మార్గము నందును మమ్ము నడిపింపుము.

**(ప్రతి రోజు సమారు 7 పర్యాయములు చదువలయును)**

**2, రబ్బనా అఫ్రిఘ్ అలైనా సబ్రన్ వ సబ్బిత్ అక్దామనా వన్సుర్నా అలల్ ఖౌమిల్ కాఫిరీన్. (అల్ బఖరహ్ 251)**

అనువాదము: ఓ మా ప్రభువా! మాపై సర్వక్షమాశక్తిని వర్షింపుము. (యుద్ద రంగమున) మడమ తిరుగని అడుగులను ప్రసాదించుము. అవిశ్వాసులతో మేము సల్పుచున్న పోరాటమునందు మాకు సహాయమును అందించుము. **(ప్రతి రోజు సమారు 11 పర్యాయములు చదువలయును)**

**3, రబ్బనా లాతుజిఘ్ ఖులూబనా బాద ఇజ్హదైతనా వ హబ్లనా మిల్లదున్కా రహ్మతన్ ఇన్నక అంతల్ వహ్హాబ్ ( ఆలే ఇమ్రాన్: 9)**

అనువాదము: ఓ మా ప్రభువా! నీ ఉపదేశమును మేము పొందిన తరువాత మా హృదయములు చంచలములు కాకుండు గాక! మాకు నీ అనుగ్రహమును ప్రసాదింపుము. నిశ్చయముగా నీవు ఒక్కడివే వర ప్రదాతవు.

**(ప్రతి రోజు సమారు 33 పర్యాయములు చదువలయును)**

**4, అల్లాహుమ్మ ఇన్నా నజ్అలుకా ఫి నుహూరిహిం వ నవూజు బిక మిన్ షురూరిహం.**

అనువాదము: ఓ మా ప్రభువా! మేము నిన్ను శతుబువుల ఎదుట డాలుగా చేసెదము, మరియు వారి దౌష్ట్య, హానికర ప్రభావాల నుండి నీ శరణమును కోరెదము

**(ప్రతి రోజు సమారు 11 పర్యాయములు చదువలయును)**

**5, అస్తఘ్ ఫిరుల్లాహ రబ్బీ మిన్కుల్లి జన్బిన్ వ అతూబు ఇలైహి.**

అనువాదము: నా పాపముల క్షమాపణ కొరకు అల్లాహ్‌ను యాచింతును. అతడు నా ప్రభువు! అతని వైపే నేను మోకరిల్లుతును.

**(ప్రతి రోజు సమారు 33 పర్యాయములు చదువలయును)**

**6, సుబ్హానల్లాహి వబిహందిహీ, సుబహానల్లాహిల్ అజీమ్. అల్లాహుమ్మ సల్లెఅలా ముహమ్మదిన్ వ ఆలె ముహమ్మద్.**

అనువాదము: అల్లాహ్ తాలా తన ప్రశంసలతో పవిత్రుడు. పవిత్రుడు మరియు చాలా గొప్పవాడు. ఓ అల్లాహ్! నీవు ముహమ్మద్ మరియు అతని సంతానముపై తమ అనుగ్రహమును అవతరింప జేయుము.

**(ప్రతి రోజు సమారు 33 పర్యాయములు చదువలయును)**

**7, అల్లాహుమ్మ సల్లెఅలా ముహమ్మదిన్ వఅలా ఆలె ముహమ్మదిన్, కమా సల్లైత అలా ఇబ్రాహీమ వ అలా ఆలె ఇబ్రాహీమ ఇన్నక హమీదుమ్ మజీద్. అల్లాహుమ్మ బారిక్ అలా ముహమ్మదిన్ వ అలా ఆలె ముహమ్మదిన్ కమా బారక్తా అలా ఇబ్రాహీమ వ అలా ఆలె ఇబ్రాహీమ ఇన్నక హమీదుమ్ మజీద్.**

అనువాదము: ఓ అల్లాహ్! నీవు ఇబ్రామీమ్ మరియు ఇబ్రాహీమ్ సంతానంపై ప్రత్యేక అనుగ్రహము అవతరింపజేసిన విధముగా ముహమ్మద్ మరిము ముహమ్మద్ సంతానంపై కూడ తమ ప్రత్యేక అనుగ్రహమును అవతరింపజేయుము. నిశ్చయముగా నీవు సర్వగుణ సంపన్నుడవు, వైభవోపేతుడవు. ఓ అల్లాహ్! నీవు ఇబ్రామీమ్ మరియు ఇబ్రాహీమ్ సంతానంపై శుభములు అవతరింపజేసిన విధముగా ముహమ్మద్ మరిము ముహమ్మద్ సంతానంపై కూడ తమ శుభములను అవతరింపజేయుము. నిశ్చయముగా నీవు సర్వగుణ సంపన్నుడవు, వైభవోపేతుడవు.

**(ప్రతి రోజు సమారు 7 పర్యాయములు చదువలయును)**

**8, రబ్బి కుల్లి షైయిన్ ఖాదిముక,రబ్బి ఫ ఆఫిజ్ని,వన్సుర్ని, వర్ హమ్ని.**

అనువాదము: ఓ నా ప్రభువా! సమస్తం నీ సేవ కొరకై ఉన్నది. ఓ నా ప్రభువా! నన్ను రక్షించుము, నాకు సహాయం అందించుము, నన్ను అనుగ్రహింపుము.

**9, రబ్బనా అఘ్ఫిర్లనా జునూబనా వ ఇస్రాఫనా ఫీ అమ్రినా వ సబ్బిత్ అఖ్దామనా వన్సుర్నా అలల్ ఖౌమిల్ కాఫిరీన్.**

అనువాదము: ఓ మా ప్రభువు మా పాపములను మరియు మా విధి నిర్వాహన అవకతవకలను క్షమించుము. ( యుద్దరంగమున) మడమ తిరుగని అడుగులను ప్రసాదించుము. అవిశ్వాసులతో వేము సల్పుచున్న పోరాటమునందు మాకు సహాయమును అందించుము.

**10, యా రబ్బి ఫస్మఅ దుఅయీ వ మజ్జిక్ ఆదాఅక వ ఆదాయీ, వఅన్జుజ్ వాదక, వ అన్సుర్ అబ్దక, వ అరినా అయ్యామకా, వ షహ్హిర్లనా హుసామక, వలా తజర్ మినల్ కాఫిరీన షరీరా.**

అనువాదము: ఓ నా ప్రభువా! నీవు నా ప్రార్దనలను ఆలకించుము.మరియు నీ శత్రువులను, నా శత్రువులను తూనతుకలు చేయుము.మరియు నీ వాగ్దానమును పూర్తిచేయుము. నీ భక్తులకు సహాయమును నొసంగుము. మాకు మా (శుభప్రదమైన) దినములను తిలకింపజేయుము, మా కొరకు నీవు ఖడ్గము చేత భూనుము. ధిక్కరించు వారిలో ఏ ఒక్క దుష్టిడిని వదలకుము.

## సద్కతుల్ ఫితర్ చెల్లింపులు:-

అల్ హందులిల్లాహ్, శుభప్రదమైన రమజాన్ మాసం ఏప్రిల్ రెండవ వారం నుండి ప్రారంభమైనది. ఇస్లాంలో ఫిత్రాన చెల్లించుటకు ఒక ప్రామాణికం గలదు. అదేమనగా ఒక సాఅ అనగా 2 కిలోల 750 గ్రాముల ధాన్యము. కావున జమాఅత్ సభ్యులు ఈ ప్రామాణికమును అనుసరించి రమజాన్ మాసపు మొదటి లేదా రెండవ దశకంలో సద్కతుల్ ఫితర్ చెల్లించుటకు ప్రయత్నించగలరు.

భారతదేశంలో ఉన్నటు వంటి వివిధ రాష్ట్రాలలో గోదుమలు, భియ్యం రేట్లు ఒక్కొక్క చోట ఒక్కొక్క విధముగా ఉన్నందున ప్రాంతీయ ధరలకు అనుగుణముగా ఫిత్రానా ను చెల్లించగలరు. ఆంధ్రా మరియు తెలంగాణ ప్రజలకు ఈ సంవత్సరం సద్కతుల్ ఫితర్ ఒక్కొక్కరికి 80/-గా నిర్ణయించడం జరిగింది. కావున జమాఅత్ సభ్యులందరు తప్పకుండా చెల్లించగలరు.

మీ మీ ప్రాంతములో పేదవారు, నిస్సహాయులు ఉన్నచో వసూలు చేసిన సద్కతుల్ ఫితర్ నుండి 90% వరకు ప్రాంతీయ మజ్లిస్ ఆమిలా నిర్ణయం మేరకు వారి కొరకు ఖర్చు చేయవచ్చును. మిగిలిన 10% నగదును తప్పకుండా మర్కజ్‌కు పంపించగలరు.

ఫిత్రానా నగదును మస్జిద్ మరమతుల కొరకు ఖర్చు చేయుటకు ఎట్టి పరిస్థితులలో అనుమతి ఉండదు.

| హదీస్ వాఖ్యములు | "ఎవరైతే నాకు సలాంలు పంపుతారో వారికి సమాధానం ఇవ్వడం కొరకు అల్లాహ్ తాలా నా ఆత్మను తిరిగి పంపిస్తాడు. తద్వారా నేను వారి సలాంకు ప్రతి సలాంను పంపగలను" (అబూ దావూద్, కితాబుల్ మనాసిక్) |
| --- | --- |

దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)*

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad

దుఆ ఆశించువారు: *SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)*

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక
Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA
POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 6. Thursday, 06, MAY 2021 Issue No. 18.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.575/- (Per Issue: 11/- ) (WEIGHT: 20-50, grms / issue)

స్వచ్ఛమైన ప్రాయశ్చిత్తమునకు ఏమి చేయవలసి ఉంటుంది?.అనే అంశంను గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మూడు విషయాల వైపు మనకు శ్రద్ధను కల్పించడం జరిగింది.

మొదటి విషయమేమనగా, ప్రతి చెడు భావన, ప్రతి చెడు ఆలోచన ముందుగా మానవుని మెదడులో జనిస్తుంది. కావున తమ మెదడును సాధ్యమైనంత మేరకు పవిత్రముగా ఉంచుకోనంత వరకు స్వచ్ఛమైన ప్రాయశ్చిత్తము లభించదు. అస్తఘ్ఫిరుల్లాహి రబ్బి మిన్ కుల్లి జంబిన్ వఅతూబు ఇలైహి అనే పదాలను మెదడు యొక్క భావాలు అనుసరించకుండా కేవలం నోటితో ఈ పదాలను పలికినంత మాత్రమున ఎలాంటి ప్రయోజనం చేకూరదు.

రెండవ విషయమేమనగా ఒకవేళ ఏదేని తప్పిదము లేదా చెడు జరిగినచో, లేదా మెదడులో చెడు ఆలోచనలు అతిగా వస్తున్నచో , వాటిని అదుపు చేయలేక పోవుచున్నచో వాటిని ఎట్టి పరిస్థితులలోనైన ఆ ఆలోచనలను దూరం చేసుకొనుటకు ప్రయత్నిస్తూ, జరిగిన వాటికి మానవుడు సిగ్గుపడుతూ, ఆవేదన చెందాలి. పాపములనగా కేవలం పెద్ద పెద్ద పాపములే కావు, అన్ని రకాల చెడులు, ఇతరుల హక్కులను హరించివేయడం, ఇతరులను చెడు పేర్లతో పిలువడం వంటి వన్నియు కూడ పాపపు పరిదిలోకే వచ్చును. ఇవియే ప్రాయశ్చిత్తమును స్వీకరింపబడకుండా అడ్డుకుంటాయి.

అనేక మంది కోర్టు వ్యాజ్యాలలో ఇతరుల హక్కులను హరించి వేయుటకు ప్రయత్నిస్తారు. చివరికి తోడబుట్టిన అన్నదమ్ములే ఒకరి హక్కులను మరొకరు హరించి వేయాలని చూస్తుంటారు. భార్య భర్తలు ఒకరినొకరు మోసం చేసుకుంటూ ఉంటారు. ఇలాంటి చెడు పనులు చేస్తూ మేము ప్రాయశ్చిత్తం చేస్తున్నాము, అల్లాహ్ తాలా మమ్ములను క్షమించివేస్తాడని భావించడం తప్పుడు ఆలోచనయే అగును. ఇది మానవుని దురాలోచనయే అగును. ఒకవేళ ఒక చిన్న తప్పిదము జరిగినను జరిగిన తప్పిదానికి సిగ్గుపడుతూ, ఆవేదన చెందినప్పుడే నిజమైన మరియు స్వచ్ఛమైన ప్రాయశ్చిత్తము అనబడును.

మరల మూడవ విషయమేమనగా, ప్రాయశ్చిత్తము చేయు వ్యక్తి నేను అన్ని రకాల చెడులను పూర్తిగా వదిలివేయుదును అనే ఒక గట్టి సంకల్పాన్ని ఏర్పర్చుకోవాలి. ఒకవైపు అస్తఘ్ఫార్ చేస్తూనే మరోవైపు ఇది రమజాన్ మాసం, కొంత కాలం తప్పులు చేయకుండా ఉందాము, ఇతరుల హక్కులను హరించి వేయకుండా ఉందాము. రమజాన్ మాసం తరువాత మనం చూసుకుందాము అనే ఆలోచనలను కల్గియున్నచో మనోభావాలను అర్థం చేసుకొనునట్టి అల్లాహ్ అట్టి ఆలోచనలు కల్గినట్టి ప్రజలను క్షమించు విషయంలో ఎలాంటి శ్రద్ధను చూపించడు. తౌబహ్-ఏ- నస్సూ అనగా స్వచ్ఛమైన ప్రాయశ్చితము చేయమని అల్లాహ్ తాలా ఎంతో స్పష్టముగా తెలియజేయుచున్నాడు. ఎలాంటి మోసపూరిత మాటలు ఉండకూడదు. అల్లాహ్ తాలాను ఎవరు కూడ మోసం చేయలేరు.

ప్రాయశ్చిత్తము చేసుకొనువారు ఈ మూడు విషయాలను తమలో కల్పించుకున్నచో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెల్పినట్లుగా అల్లాహ్ తాలా వారికి స్వచ్ఛమైన ప్రాయశ్చిత్తము చేసుకొను భాగ్యమును కల్పించును. ఫలితముగా అతనిలోని చెడులన్ని దూరమై, సద్గుణాలు, సత్ప్రవర్తనలు వాటి చోటును తీసుకుంటాయి. సద్గుణాలపై ఇదొక విజయము అనబడును. ఆపై శక్తి సామార్థ్యములను అనుగ్రహించడం అల్లాహ్ తాలా బాధ్యత. ఎందుకనగా అన్ని రకాల శక్తి సామర్థ్యాలకు అతడే యజమాని. కావున చెడులను సద్గుణాలుగా మార్చునట్టి ఈ స్వచ్ఛమైన ప్రాయశ్చిత్తమును గూర్చి అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఈ విధముగా తెలియజేశాడు. మన్ తాబ వా ఆమన వ అమిలా స్వాలిహన్ ఫ ఉలాయిక యుబద్దిలుల్లాహు సయ్యిఆతిహిం హసనాతిన్ వకానల్లాహు ఘఫూర రహీమ (ఫుర్కాన్: 71). అనగా ప్రాయశ్చితం చేయువారు, విశ్వసించువారు, సత్కార్యములు చేయువారి చెడులనే అల్లాహ్ తాలా సద్గుణాలుగా మార్చివేయును. అల్లాహ్ అధికముగా క్షమించువాడు, పదే పదే కరుణించువాడు.

ఇలాంటి మార్పును కల్పించుకోవలసిన అవసరం ఉన్నది. ముందుగా మనోభావాలను పవిత్రం చేసుకోవడం కోసం అస్తఘ్ఫార్‌లతో పాటు ప్రయత్నాలు కూడ చేయాలి. ఆ తరువాత చిన్న చిన్న తప్పిదాలపై కూడ తప్పుచేశాననే బాధ, ఆవేదన కలగాలి. ఆ తరువాత ఎలాంటి పరిస్థితులు ఎదురైనను, ఎలాంటి ఆశలు చూపినను చెడుల దరికి చేరకూడదనే ఒక గట్టి సంకల్పాన్ని కల్గి ఉండాలి. ఆపై తమ ప్రతి పని, ప్రతి కార్యము అల్లాహ్ తాలా ప్రీతికి అనుగుణముగా ఉండునట్లుగా ప్రయత్నించాలి. ఈ ఉపవాస రోజులు అందుబాటులో ఉన్నందున ఈ మాసంలో మానవుడు సహనంను, త్యాగాన్ని అలవర్చుకొను శిక్షణను తీసుకొనుటకు ప్రయత్నించును. రోజాల శుభముల నుండి అనుగ్రహాన్ని పొందుటకు ఈ ప్రయత్నాలే ఫలితాన్నిచ్చును. ఇలాంటి ప్రయత్నాలు చేయవలెయును. అప్పుడే క్షమాపణలతో కూడిన దశకం క్షమింప జేయుటకు తగిన సామాగ్రిని ఏర్పాటు చేయును. కేవలం మధ్య దశకమే గాకుండా, చివరి దశకం కూడ మానవునికి క్షమాపణ కల్పించు సామాగ్రిని ఏర్పాటు చేయును. కేవలం రమజాన్ మాసమే గాకుండా తరువాత వచ్చునట్టి ప్రతి మాసం కూడ, ప్రతి సంవత్సరం మరియు ప్రతి సంవత్సరములో వచ్చునట్టి ప్రతి రోజు కూడ క్షమింపజేయు సామాగ్రిని కల్పించును. కావున మధ్య దశకం క్షమింపజేయు దశకమని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పిన ఉపదేశము వెనుక ఉన్నటు వంటి ఈ స్ఫూర్తిని అర్థము చేసుకుంటూ, అందుకు అనుగుణముగా నడుచుకొనుటకు మనము ప్రయత్నం చేయవలెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పినారు: " దాసుడు స్వచ్ఛమైన మనస్సుతో దేవుని వైపు శ్రద్ధను కనబర్చుతున్నప్పుడు దేవుడు దాసుని పట్ల శ్రద్ధ చూపడనే విషయాన్ని విజ్ఞత ఎందుకు ఆమోదిస్తుంది. వాస్తవానికి అత్యంత కరుణామయుడైన, దయామయుడైన ఆ అల్లాహ్ దాసుడికన్న ఎన్నో రెట్లు ఎక్కువగా అతని వైపు శ్రద్ధను కనబర్చును. అందుకోసమే పవిత్ర ఖుర్ఆన్‌లో అల్లాహ్ తాలా పేరు .... తవ్వాబ్ అని పేర్కొనడం జరిగింది. అనగా అధికముగా శ్రద్ధను కనబర్చువాడు. కావున దాసుని శ్రద్ధ కేవలం తప్పిదము, సిగ్గు, ఆవేదన, ఆత్రుతతో కూడినదై యుండును. కాని దేవుని శ్రద్ధ కరుణామ యముగా, క్షమాప్రాయముగా ఉంటుంది." (చశ్మయే మఅరుఫత్, రూహాని ఖజాయిన్ సంపుటి 23, పుట 133-134, ప్రచురణ లండన్).

కావున మనలో ఎవరైతే నిజమైన అస్తాఘ్ఫార్‌లు చేయుచూ, స్వచ్ఛమైన ప్రాయశ్చిత్తము ఆశించుతూ, ఈ శుభప్రదమైన రమజాన్ మాసంలో ఆయా శుభాల ప్రభావాలను తమలో చూసుకుంటూ, దేవుని యొక్క కరుణా మరియు క్షమాగుణాలతో ప్రభావితులవుదురో వారు చాలా అదృష్టవంతులు. ఒకవేళ అలసత్వమవుచున్నచో అది కేవలం దాసుల వైపు నుండే అవుతుంది. నిర్లక్ష్యమవుచున్నచో అది కూడ దాసుల వైపు నుండే అవుతుంది. లేనిచో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం తెల్పినట్లుగా అల్లాహ్ తాలా దాసుని కన్న ఎక్కువగా అతని వైపు శ్రద్ధను కనబర్చుతాడు. ఈ విషయమునే అల్లాహ్ ఒక చోట ఈ విధముగా తెల్పుచున్నాడు. దాసుడు తన వద్దకు రావాలని, ప్రాయశ్చిత్తం చేసుకోవాలని అల్లాహ్ తాలా ఎదురు చూస్తుంటాడు. ఈ విషయాన్నే అల్లాహ్ తాలా ఈ విధముగా కూడ తెల్పుచున్నాడు. వల్లాహు యురీదూ అన్‌యతూబ అలైకుం (నిసా: 28) అనగా మిమ్ములను కరుణించాలని అల్లాహ్ తాలా ఎదురు చూస్తున్నాడు. మీ ప్రాయశ్చిత్తమును స్వీకరిస్తూ మిమ్ము సత్కరించాలని చూస్తున్నాడు. కావున ఏ పనినైతే అల్లాహ్ తాలా మీ కోసం ఎంచుకున్నాడో, దానిని పూర్తి చేయాలని కోరుకుంటున్నాడో దానిని పూర్తి చేయకుండా ఎలా ఉండగలడు. అందుకే అస్తాఘ్ఫార్‌లు చేస్తూ దేవుని సన్నిధిలో మోకరిల్లడం ఇది దాసుని కర్తవ్యం. ఆ తరువాత దేవుడు ఏ విధముగా శ్రద్ధను కనబర్చుతూ అతని వైపు వచ్చునో చూడండి. కావున ఈ మాసంలో అల్లాహ్ తాలా యొక్క కరుణ, క్షమాగుణాల ఇతర మాసాల కంటే ఎక్కువగా తన దాసులపై కురిపించుచున్నచో వాటి నుండి ప్రయోజనం పొందుటకు సాధ్యమైనంత మేరకు ప్రయత్నించవలెను. ఆపై ఎల్లప్పుడు అల్లాహ్ తాలా యొక్క ఈ ఆదేశమును గుర్తుంచుకోవలెను. వ మన్ తఅబ వ అమిల స్వాలిఅన్ ఫ ఇన్నహు యతూబు ఇలల్లాహి మతాబ (ఫుర్ఖాన్: 72). అనగా ఎవరైతే ప్రాయశ్చిత్తం చేయుచూ, సత్కార్యములు చేయుదురో, వారే స్వచ్ఛమైన ప్రాయశ్చిత్తముతో దేవుని వైపు మ్రొగ్గు చూపేవారగుదురు. ఇక్కడ స్వచ్ఛమైన ప్రాయశ్చిత్తముతో పాటు సత్కార్యములు చేయాలనే నిబంధన గలదు. కావున నేను ముందుగా తెల్పినట్లుగా, అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు. మధ్య దశకంను క్షమాప్రపూర్ణ దశకంగా ప్రకటించాడు. కావున అల్లాహ్ తాలా ప్రీతికి అనుగుణముగానే మన ఆచరణలు ఉన్నప్పుడే ఈ క్షమా ప్రపూర్ణత తన ప్రభావంను మనపై చూపిస్తుంది.

అలా అస్తాఘ్ఫార్‌లు మరియు సత్కార్యములు మనలను రమజాన్ మాసపు చివరి దశకంలోకి ప్రవేశింపజేసినప్పుడే ఆ చివరి దశకం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఆదేశం మేరకు అది మనలను నరకంనుండి కాపాడునది అవుతుంది. అల్లాహ్ తాలా ఒకచోట ఈ విధముగా తెల్పుచున్నాడు. వమా కాన అల్లాహు ముఅజ్జిబహుం వ హుం యస్తఘ్ఫిరూన్ (అల్ ఇన్‌ఫాల్ :34)అనగా క్షమాపణలు యాచించువారిని అల్లాహ్ శిక్షించడు.

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz